కరీంనగర్ వార్త
శనివారం 3, డిసెంబర్ 2022
16 పేజీలు

## సిరిసిల్ల నేత హరిప్రసాద్‌ను సన్మానించిన గవర్నర్




16లో...

# ఉత్తర తెలంగాణపై
# కమలం కన్ను

**6 పార్లమెంట్, 21 అసెంబ్లీ స్థానాలపై కన్ను**
**వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న నేతలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికార సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీ ఉత్తర తెలంగాణ ప్రాంతంలో పాగా వేయాలని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. తెలంగాణలో అత్యధిక ప్రాధాన్యత కలిగిన ఉత్తర తెలంగాణ జిల్లాలో భాజాపా గెలుపొందాలని ఆ పార్టీ రాష్ట్ర అగ్ర నేతలు కొన్ని పార్లమెంట్, మరికొన్ని అసెంబ్లీ సీట్లపై కన్నువేసిట్లు విశ్వసనీయ సమాచారం. ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ లాంటి సీట్లను గెలుచుకుంది. ఈ సీట్లను గెలుచుకోవడం కాదు ఆ మూడు స్థానాలలో కూడా టిఆర్ఎస్ పార్టీ మహామునులు అయిన కల్వకుంట్ల కవిత నిజామాబాద్ నుంచి, బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ నుంచి గెలిచి, టిఆర్ఎస్ పార్టీ ఉనికినే ప్రశ్నించిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో నక్సలైట్ల ప్రాబల్యం అత్యధికంగా ఉన్న ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ లాంటి ప్రాంతాలలో కాషాయ రంగు జెండాను ఎగుర వేసి ఉత్తర తెలంగాణ ప్రజలు నూతన చరిత్ర నెలకొల్పారు. ఈ నేపథ్యంలో భాజాపా కరీంనగర్, నిజాబాద్, ఆదిలాబాద్ జిల్లాలోని 21 అసెంబ్లీ నియోజక వర్గాలలో కాషాయ రంగు జెండాను ఎగురవేయాలని నిర్ణయం తీసుకున్నారు.



2 లో..



## ధాన్యం తరలింపులో
## దాగుడు మూతలు

**జిల్లాలో మిల్లులు ఉన్నా పక్క జిల్లాలకు తరలింపు**
**అధికారుల తీరుతో మిల్లర్లలో ఆందోళన**

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే అధికంగా రైతులు వరి ధాన్యాన్ని పండించారు. ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యాన్ని సరైన టైంలో మిల్లులకు అధికారులు పంపించే ఏర్పాట్లు చేశారు. కొందరు మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోమని రైతులను ఇబ్బందులకు గురిచేశారు. పౌరసరఫరాల శాఖ అధికారులు 15 రోజుల క్రితం కొన్ని మిల్లులకు నోటీసులు జారీ చేశారు. కొత్త మిల్లుల్లో నాలుగింటికి అధికారులు ధాన్యం దించుకోవడానికి ఆర్డర్లు ఇచ్చారు.

2 లో..

## పద్మనగర్‌లో
## దారుణం

**కుటుంబ కలహాలతో అక్కను చంపిన తమ్ముడు**



గాలి కవిత (ఫైల్)

**తంగళపల్లి, ప్రభాతవార్త :** కుటుంబ కలహాలతో అక్కను తమ్ముడు కత్తితో పొడిచి అంతమొందించిన ఘటన తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామంలో చోటుచేసుకుంది.

2వ పేజీలో...

## రోజుకు 2.3లక్షల టన్నుల
## బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యం



**రోజు 16లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగింపు**
**జిఎంకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఅండ్ఎండి దిశానిర్దేశం**

**గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** 2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి నిర్దేశించుకున్న 70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు మిగిలున్న 4 నెలల కాలంలో రోజుకు కనీసం 2.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలని, అన్ని ఏరియాలు తమకు కేటాయించిన లక్ష్యాలను రోజూవారీగా సాధించేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని అన్ని ఏరియాల జిఎంలకు సంస్థ సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు.

2లో...

## వైఎస్ షర్మిల
## బిజెపి వదిలిన బాణం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



8వ పేజీలో...

# ఉత్తర తెలంగాణపై కమలం కన్ను

మొదటి పేజీ తరువాయి...

ఈ మేరకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం ఒక పథకం రచించారు. వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అలాగే ఈ సారి గెలిచిన మూడు స్థానాలతోపాటు పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం గెలుపును కూడా భాజాపా ఖాతాలో చేసుకుంటున్నారు. ఎందుకంటే మొదటి నుంచి పెద్దపల్లి పార్లమెంట్ సీటును కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి 1989 నుంచి గెలుస్తూ ఆయన ఆధీనంలో పెట్టుకున్నారు. ప్రస్తుతం స్వర్గీయ వెంకటస్వామి వారసత్వం పునికి పుచ్చుకొని డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఇప్పటికీ ఒక పర్యాయం ఎన్నికయ్యారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు వివేక్ వెంకటస్వామి ప్రజలలో ఉన్నారు. ఆయన పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలను వివేక్ ప్రభావితం చేస్తారని పలువురు రాజకీయ నాయకులు, నిపుణులు చెబుతున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలను భాజాపా వైపు ప్రభావితం చేయడానికిప్రత్యేక వ్యూహాలు రచించి ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి గుండె కాయలా నిలిచే ఉత్తర తెలంగాణ జిల్లాలలో పట్టు సాధించిన భాజాపా ఈ సారి అసెంబ్లీ స్థానాలలో అధిక మొత్తంలో గెలుపు బాటలోనే ముందుకు పోవడానికి పథకాలు రూపొందిస్తున్నారు. ఇందుకోసం భాజాపా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బ ండి సంజయ్ చేపట్టే పాదయాత్రను పూర్తి స్థాయిలో వినియోగించాలని పాదయాత్రను 20 రోజులు దాదాపు 225 కిలోమీటర్ల దూరం ఉత్తర తెలంగాణ జిల్లాలోని ప్రధాన నగరాలు, పట్టణాలు, గ్రామాలను కలిసేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, ముఖ్యంగా ఈ పాదయాత్రలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయడానికి ప్రణాళికను రూపొందిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత కెసిఆర్, ఆయన కుటుంబం అవినీతికి పాల్పడ్డారన్న ప్రచారం విస్తృతంగా చేయడానికి సిద్ధం అవుతున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ప్రస్తుతం జరుగుతున్న ఈడి దాడులకు బిజెపికి ఎలాంటి సంబంధం లేదని ప్రచారం ప్రతి మనిషికీ అర్థం అయ్యే విధంగా చేయడానికి కార్యకర్తలను సైతం తయారు చేయడానికి సిద్ధం అవుతున్నారు. ఈ ప్రచారంలో భాగంగా భాజాపా జాతీయ స్థాయి అగ్ర నాయకులు అమిత్ షాను తుత్తర తెలంగాణ ప్రాంత ప్రచారానికి 15 నుంచి 20 సార్లు తీసుకువచ్చి అలాంటి పెద్దలను కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. మొత్తం మీద తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టాలంటే ఉత్తర తెలంగాణలో పాగా వేయాలని కమలనాథులు వ్యూహాలు రచిస్తున్నారు.

# వరి ధాన్యాన్ని ఇతర జిల్లాలకు తరలిస్తున్న అధికారులు

మొదటి పేజీ తరువాయి...

మిగతా మిల్లులకు ఆర్డర్ ఇవ్వలేదు. ఎందుకనగా వారు లీజు మిల్లులు అయినందున ఇవ్వలేదని అధికారులు తెలిపారు. ధాన్యానికి ఎవరు గ్యారెంటీ ఇస్తారు అని టైంకు మరాడించి ధాన్యం ఇవ్వకపోతే ఎలా అని అధికారులు తెలిపారు. గత రెండు సీజన్లో కూడా లీజులకు నడిచిన మిల్లులకు ధాన్యం అధికారులు దించారు. చాటుగా కలిసిన కొందరు మిల్లర్లకు అధికారులు ధాన్యం దిగుమతి ఆర్డర్లు ఇచ్చారు. కలవని మిల్లర్లకు ధాన్యం దిగుమతి ఆర్డర్ ఇవ్వలేదు అని రైస్ మిల్లర్లు అనుకుంటున్నారు. జిల్లాలో పండించిన ధాన్యం ఇక్కడ ఉన్న మిల్లులకు సరిపోతాయని మిల్లర్లు అనుకుంటున్నారు. ఇక్కడ మిల్లర్ల పరిమితి మించిపోయిన తర్వాతే ధాన్యమును వేరే జిల్లాలకు తరలించాలి. కానీ అధికారులు పై అధికారులకు ఏవిధంగా తెలిపారు. కానీ అప్పటికప్పుడు వేరే జిల్లాలకు తరలించాలని ఆర్డర్లు తీసుకువచ్చారు. కోట్ల రూపాయలతో జిల్లాలో నిర్మాణం చేసిన మిల్లర్ల యజమానుల పరిస్థితి ఏమిటి. అప్పులు చేసి, బ్యాంకు రుణాలు తీసుకొని నిర్మాణం చేస్తే సహకరించాల్సిన అధికారులే ఇలా చేస్తే ఎలా...? వారి పరిస్థితి ఏమిటి.... దీంతో స్థానికంగా ఉపాధి కల్పించాలని నిర్మించిన పరిశ్రమల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యే పరిస్థితి ఉంది. ప్రతి మిల్లర్ల వద్దకు వెళ్లి అధికారులు ఇకనుండి దించుకోకండి అని మిల్లర్లకు చెప్పినట్లు సమాచారం.



రవాణా చేసే లారీ యజమానులకు అధికారులు నిజామాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తరలించాలని హుకుం జారీ చేసినట్లు తెలుస్తుంది. కొందరు లారీ యజమానులు రెండు మూడు ట్రిప్పులు నిజామాబాద్ జిల్లాకు తరలించినట్లు తెలిసింది. ఇతర జిల్లాలకు ధాన్యాన్ని తరలించాల్సిన అత్యవసరం ఏమిటి. దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి...! అధికారులకే తెలియాలి. ప్రభుత్వం ఇతర జిల్లాలకు ధాన్యాన్ని తరలిస్తే ట్రాన్స్పోర్టు పరంగా ప్రభుత్వానికి నష్టం జరిగే అవకాశం ఉంది. ఇక్కడే ఉన్న మిల్లులో ధాన్యం దించే అవకాశం ఉండగా ఇతర జిల్లాలకు తరలించవద్దని మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రోజుకు 2.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...




శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి ఆయన అన్ని ఏరియాల జిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, ఆయనతోపాటు సంస్థ డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్, ఎన్.బలరాం, సత్యనారాయణ రావు, అడ్వైజర్ డిఎన్.ప్రసాద్, ఇడి కోల్‌మూవ్‌మెంట్ జె.అల్విన్, వివిధ విభాగాల జిఎంలు ఎం.సురేష్, కె.సూర్యనారాయణ, సిహెచ్.నర్సింహ రావు ఉన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్జీ 1 నుంచి జిఎం కల్వల నారాయణ, ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ఆంజనేయ ప్రసాద్, దాసరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్జీ 2 ఏరియా నుంచి జిఎం ఎ.మనోహర్ పాల్గొన్నారు. గత నెలలో సగటున రోజుకు 2లక్షల టన ఉ్నల పైబడి బొగ్గు ఉత్పత్తి సాధించామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇకపై రోజుకు 2.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంతోపాటు రవాణా సాధించే దిశగా ముందుకు సాగాలని తెలిపారు. ఓబి వెలికి తీత పనులను ఏజెన్సీలకు అప్పగించడం జరిగిందని, వారు రోజుకు కనీసం 16లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని తొలగించేలా ఆయా ఏరియాల జిఎంలు చొరవ చూపాలని సూచించారు. గత నెలలో అత్యధికంగా ఓబి వెలికి తీతలో 15లక్షల క్యూబిక్ మీటర్ల మైలురాయిని తొలిసారి సింగరేణి దాటిందని తెలిపారు. అనంతరం అన్ని ఏరియాల్లో జరిగిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలపై సిఅండ్ఎండి జిఎంలతో సమీక్షించారు. గరిష్టంగా ఉత్పత్తి చేస్తున్న మణుగూర్, ఇల్లందు, ఆర్జీ 1, 2 ఏరియాల కృషి పట్ల ఆయన జిఎంలకు అభినందనలు తెలిపారు. ఉత్పత్తి అవుతున్న బొగ్గును వెనువెంటనే వినియోగదారులకు అందించేందుకు కోల్‌మూవ్‌మెంట్ శాఖ రైల్వే వారిని సమన్వయపరుచుకుంటూ తగినన్ని రేకులను సమకూర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.




# పద్మనగర్‌లో దారుణం

మొదటి పేజీ తరువాయి...







పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మనగర్ గ్రామానికి చెందిన గాలి కవితకు(45) సిరిసిల్ల పట్టణానికి చెందిన ఓ వ్యక్తితో పెళ్లి జరిగింది. కవితకు ఇద్దరు కూతుళ్లు కాగా, కొన్ని సంవత్సరాలుగా భర్త నుండి వేరుపడి తల్లిదండ్రుల వద్ద పద్మనగర్‌లో ఉంటూ బీడీ కార్మికురాలిగా పనిచేస్తూ ఇద్దరు కూతుళ్లను పోషించుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తుంది. రెండు సంవత్సరాల క్రితం పెద్ద కూతురి వివాహం చేయగా, చిన్న కూతురు చదువుకుంటుంది. శుక్రవారం సాయంత్రం ఇంట్లో బీడీలు చుడుతున్న కవిత దగ్గరికి తమ్ముడు శివకుమార్ వచ్చి కత్తితో విచక్షణా రహితంగా పొడిచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సిరిసిల్ల రూరల్ సీఐ బి.ఉపేందర్, ఎస్ఐ పి.లక్ష్మారెడ్డిలు సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృత2దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి నిందితునిపైన కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.లక్ష్మారెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా సిరిసిల్ల డీఎస్పీ విశ్వప్రసాద్ హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.

# అన్ని వర్గాల ప్రజలు యువత తమ ఓటును నమోదు చేసుకోవాలి

ప్రభాతవర్త ప్రతినిధి- హన్మకొండ

అన్ని వర్గాల ప్రజలు, యువత తమ ఓటును నమోదు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు, యువజన స్వచ్ఛందం స్వయం సహాయక సంఘ ప్రతినిధులు ఓటరుగా నమోదు చేసుకొని వారిని గుర్తించి నమోదు చేయుటకు సహకరించాలన్నారు. వెబ్‌సైట్ ద్వారా, ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఫారం ఆరు నింపి కొత్త ఓటరుగా నమోదు, 6బి తో ఆధార్ లింక్ చేసుకోవాలన్నారు. ఫారం 8 నింపి ఓటరు కార్డులో మార్పులు, సవరణ చేసుకోవాలన్నారు. చేర్పులు, మార్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులు అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలపాలన్నారు. ఓటరు నమోదు, అభ్యంతరాలను డిసెంబర్ 26లోగా పరిశీలన చేయాలన్నారు. ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. కలెక్టర్ అట్టి ప్రకటణలో వెల్లడించారు.

## ప్రజా గ్రంధాలయంలో

# జిల్లా స్థాయి పోటీలు

**భీమదేవరపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

ముల్కనూర్ ప్రజా గ్రంధాలయంలో ఉపన్యాస వ్యాసరచన క్విజ్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

ఈ నెల 9న కోడూరు రాజయ్య స్మారకార్థం 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు జూనియర్‌గా ఇంటర్మీడియట్ నుంచి ఆ పై స్థాయి విద్యార్థులు కలిగిన వారు సీనియర్స్ విభాగాలుగా విభజించి జూనియర్స్ వ్యాసరచన పోటీలో సైబర్ క్రైమ్ సేఫ్టీ మెజర్ అనే కథనం మీద సీనియర్స్ విభాగం చెందిన విద్యార్థులు ప్రజాస్వామ్యం ఓటు విలువ ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తామని ఉపన్యాస పోటీల్లో జూనియర్స్ విభాగానికి సినిమాలు క్రీడలు యువతపై ప్రభావం సీనియర్స్ విధ్యార్థులు భారత రాజ్యాంగం రాజ్యాంగ మూలాలు రాజ్యాంగం పరిరక్షణ పౌరుల పాత్ర, ఉదయం 11.30 గంటల నుంచి 3 గంటల వరకు నిర్వహిస్తామని అనంతరం సీనియర్స్ విభాగం నుంచి నలుగురు జూనియర్స్ విభాగం నుంచి నలుగురు గ్రూపులుగా ఏర్పడి క్విజ్ పోటీలు నిర్వహిస్తామని అనంతరం ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు జ్ఞాపకం చేయబడునని ప్రజా గ్రంధాలయ నిర్వాహకులు తెలిపారు.

# వికలాంగుల అభ్యున్నతికి కృషి

## : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల, ప్రభాతవార్త

రాష్ట్రంలోని వికలాంగుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మహిళా శిశు వికలాంగులు, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అర్హులైన ఆరుగురు వికలాంగులకు ద్విచక్రవాహనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల కోసం వికలాంగ పెన్షన్‌తో పాటూ బ్యాటరీ సైకిల్, ద్విచక్రవాహనాలు అందజేస్తూ వారికి అండగా ఉంటున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల



ప్రజలకు పథకాలు అందజేస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందు తున్నా రన్నారు. రైతు మృతి చెందగా ఆమె భర్తకు రూ. 5లక్షల రైతు బీమా చెక్కును అంద జేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం



లావణ్య అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఎంపీపీ తోట నారాయణలతో పాటూ ఆయా వార్డుల కౌన్సి లర్లు, ఆయా గ్రామాల సర్పం చ్‌లు, ఎంపీ టీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌గా నియామకం అయిన గడ్డం చుక్కారెడ్డి, వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్‌లను మున్సిపల్ కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మార్కెట్ కమిటి చైర్మెన్ చాంబర్‌లో కౌన్సిలర్లు మాడూరి శ్రీనివాస్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, దండె జమున క్రిష్ణ, చేపూరి హేమలత సత్యనారాయణ, బిజిలి అనిత తిరుపతి, రాజన్నల ప్రణీత రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వీరి హయంలో మార్కెట్ మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిశీలన

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో శుక్రవారం కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈసందర్బంగా సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలను తొందరగా పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా గ్రామంలో బలహీన వర్గ గృహ సముదాయానికి సంబందించిన భూమి కబ్జాకు గురి కాకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నరేందర్ రెడ్డి, పాపిరెడ్డి, తహసీల్దార్ రాజ్‌కుమార్, వార్డు మెంబర్ నేరెళ్లకవిత తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

కరీంనగర్ క్రైం,ప్రభాతవార్త:

హైదరాబాద్ హైకోర్టు న్యాయవాదిపై దాడిని నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు విధులు బహిష్కరించారు.హైదరాబాద్ సిటి సివిల్ కోర్టులో న్యాయవాది సయ్యద్,యాకుబ్ జైర్‌పై ప్రత్యర్థులు దాడి చేసి,కారును ధ్వంసం చేయడం బాధకారమని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రం రాజిరెడ్డి పేర్కొన్నారు.న్యాయం కోసం పోరాడుతున్న న్యాయవాదులకు రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల సంరక్షణ చట్టం తీసుకురావలని కోరారు.

## జ్ఞాన సరస్వతి ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి కరీంనగర్‌లోని మీనాక్షి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ప్రధాన వైద్యులు శ్రీ రామోజు జయ రవికుమార్ దంపతులు విరాళాన్ని అందించి అమ్మవారి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ నిర్వహకులకు యాభై వేల రూపాయాలను అందించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కరుణకటాక్షాలు కలుగాలని ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. చొప్పదండి పట్టణంలో జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణం పూర్తైందని ప్రధాన ఆలయంగా జ్ఞాన సరస్వతి ఉపాలయాలుగా లక్ష్మీదేవి లలితాదేవి, వినాయకుడు, పంచముఖ ఆంజనేయస్వామి, మానసదేవి,నవగ్రహ మండపాలను నిర్మించామని ప్రతిష్టలో ప్రతి ఒక్కరూ బాగస్వామ్యం కావాలని నిర్వాహకులు కోరారు. ఈనెల 6 నుండి 9 వరకు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, సంబోజి శేఖర్, పూసాల భూమేశ్వర్, మీనాక్షి సూపర్ స్పెషాలిటి హస్పిటల్‌వైద్యులు సదానందం ఇంచార్జీ ఎడ్ల కిషోర్, పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మహిళా చైతన్య సదస్సును జయప్రదం చేయండి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

సావిత్రి బాయి పూలే 192వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పి చైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేశవ గార్డెన్‌లోఓ శనివారం నిర్వహిస్తున్న మహిళా చైతన్య సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి రాచకొండ లక్ష్మి, టిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరీలు కోరారు. మండల కేంద్రంలోని ఆదివరహా స్వామి క్షేత్రంలోని కల్యాణ మండపంలో శుక్రవారం సావిత్రి బాయి పూలే జీవిత నేపథ్యంతోపాటు చైతన్యం కోసం చేసిన సేవలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాళ్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ మహిళా చైతన్య సదస్సును



అన్ని గ్రామాల్లోని మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత, నాగారం సర్పంచ్ ఈటవేన కొమురమ్మ, నాయకురాల్లు భూపల్లి జ్యోతి, కొలిపాక లక్ష్మి, కమ్మగోని మౌనిక, హసీనా బేగం, గ్రామ శాఖ అధ్యక్షురాల్లు గుర్రం కవిత, కుంభం పద్మ, మేదరి మంగ, గాజుల అనూష, ఆదేపు రజిత, గట్టమ్మ ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## లైన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు బాబురావుకు సలాం-శ్రీనివాస్

రామగిరి, డిసెంబర్02, ప్రభాతవార్త



లైన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు బి.బాబురావు పట్టుదలకు సలాం అని సెంటీనరీకాలనీ లైన్స్‌క్లబ్ అధ్యక్షులు మూల్మూరి శ్రీనివాస్ శుక్రవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే లైన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు బి.బాబురావు జన్మదినంను పురస్కరించుకొని పన్నూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల్లో పండ్ల పంపిణీ కార్యక్రమంను సెంటీనరీకాలనీ లైన్స్‌క్లబ్ అధ్యక్షులు మూల్మూరి శ్రీనివాస్ చేప్పాట్టారు. కాగా ఈ పండ్ల పంపిణీని పన్నూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల్లోని పిల్లలకి, పలువురు స్థానిక పేద ప్రజలకు స్థానిక సర్పంచ్ అల్లం పద్మ చేతుల మీదుగా పండ్లను అందించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో లైన్స్‌క్లబ్‌ను చేపట్టిన బి.బాబురావు పట్టుదలకు సాలాం అని అన్నారు. ఆయన పట్టుదలతో మొదలు పెట్టిన ఈ క్లబ్ ప్రసుత్తం అనేక పేద ప్రజలకు, ఆపదలో ఉన్న పలువురికి ఎల్నో రకాలుగా ఉపయోగపడుతోందంటే ఆయన పట్టుదలే అని అన్నారు. ఈ సందర్బంగా ఆయన పట్టుదలకు సాలాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, క్లబ్ సభ్యులు కళాధర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, నాయకులు కుమార్ యాదవ్, అంగన్వాడీ సిబ్బంది రాజ్‌కుమార్, సాయి, సాగర్, తదితరులున్నారు.

## బహుజన సాహిత్య అవార్డు గ్రహీతను సన్మానించిన జడ్పీ చైర్మన్

మంథని - ప్రభాతవార్త



మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన కాసిపేట సంతోష్‌కుమార్ బహుజన సాహిత్య అవార్డును ఇటీవల ఢీల్లీలో అందుకున్న సందర్బంగా శుక్రవారం మంథనిలోని రాజగృహాలో జడ్పీచైర్మన్ పుట్ట మధు ఆయనను అభినందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద ్కర్ జాజీయ అవార్డు గుంజపడుగు గ్రామానికి చెందిన సంతోష్‌కుమార్‌కు రావటం ఎంతో సంతోషకరమన్నారు. సాహిత్య రంగంలో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, టిఆర్ఎస్ నాయకులు వేలు ్వల గట్టయ్య, మంథని లక్ష్మణ్, అక్కపాక సంపత్, దేవళ్ల విజయ్‌కుమార్, గుంజపడుగు సర్పంచ్ కుంట రాజు, ఎంపిటిసి ఊదరి లక్ష్మి లచ ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ Plot available for sale @ Tirumala Nagar Karimnagar, Area 244Sq Yards. Contact 8886780313, 8639261205.

(Ro.No.41842)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- సహాయ ఓటరు నమోదు అధికారి బండి ప్రకాశ్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు జనవరి 1,2023నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నామోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంథని సహాయ ఓటరు నమోదు అధికారి బండి ప్రకాశ్ కోరారు. శుక్రవారం మంథని మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో బాగంగా ఫారం-6ద్వార నూతన ఓటు, ఫారం-7 ద్వార ఓటు తొలగింపు, అభ్యంతరం, ఫారం-8 ద్వార ఓటు బదిలీ సవరణలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఫారం-68 ద్వార వయోజన ఓటుకు ఆధార్‌లింకు, అదేవిధంగా వందశాతం వయోజన ఓటు నమోదు అయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా 100శాతం ఓటుకు ఆధార్ లింకు అయ్యేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సవరణలు తొలగింపుల కోసం ధరఖాస్తులు సంబంధిత అన్ని పొలింగు స్టేషన్లలో డిసెంబర్ 3, 4 తేదీల్లో తీసుకోబడు తుందన్నారు. ఈ అవ కాశాన్ని అందరు సద్విని యోగం చేసుకునని తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయుటకు సహాకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ నరేశ్, ఆర్ఐ రాజిరెడ్డి ఉన్నారు.

## డిగ్రీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడింపించాలి

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ఆర్టీసీ ద్వార ప్రత్యేకంగా బస్సులు నడిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ డిఎం శ్రీనివాస్‌ను కోరారు. శుక్రవారం మంథనిలోని రాజగృహాలో డిఎం, ప్రిన్స్‌పాల్, విద్యార్థులతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రావటానికి విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వివిధ గ్రామాల నుండి బస్సులు నడిపించే విధంగా చూడాలని ఆమె కోరారు. వెంటనే స్పందించిన డిఎం శ్రీనివాస్ మంథని డిపో పరిధిలోని సందరెల్లి, దామెరకుంట, ఖానాపూర్ మొదలైన రూట్లలో బస్సులు నడిపించటానికి సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలోడిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎండి తాహెర్‌తో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లికి బోనాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని రవీందర్‌రోడ్ గంగపుత్ర సంఘం ఆధ్వ ర్యంలో స్థానిక తాళ్ల చెరువు కట్టపై గల గంగమ్మ తల్లికి బోనాలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘ మహిళలు పెద్ద ఎత్తున బోనాలను ఎత్తుకొని పుర వీధుల గుండా ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ బోనాల కార్యక్రమానికి కోరుట్ల ఎమెమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బీజేపీ నాయకులు సురభి నవీన్‌లు పాల్గొనగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, టీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల తల్లిదండ్రులకు ముఖ్య అతిథులుగా హాజరైన వక్తలు అవగాహన సదస్సు నిర్వహించారు. దివ్యాంగులైన పిల్లలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని అన్నారు. వారిలో ఉన్న ప్రతిభను గుర్తించాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, తహశీల్దార్ దత్తు ప్రసాద్, ఎంపిడిఓ విజయ్ కుమార్, మండల విద్యాధికారి పల్లెపాటి సంపత్ రావు, స్థానిక సర్పంచ్ నీలం సరిత, ఫిజియో థెరపిస్ట్ శంకర్, పిడి.క్రిష్ణ, దివ్యాంగ పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, గాయత్రి, దివ్యాంగులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## ఆదివరహా స్వామిని దర్శించుకున్న అధికారులు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆదివరహస్వామిని శుక్రవారం రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు రెందల శోభారాణి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ జి.శ్రీధర్, సిడబ్ల్యూసి సభ్యులు సుమలత, శ్యాంసుందర్‌లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## వరస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త



గత సంవత్సరం కాలం నుండి కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలతో పాటూ ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మేడిపల్లి, రాయికల్ మండలాల్లో వరస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగలను పట్టుకున్నట్లు డీఎస్పీ రవీందర్‌రెడ్డి తెలిపారు. కోరుట్ల పోలీసు స్టేషన్‌లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు దొంగలను అరెస్ట్ చూపారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ గత కొద్ది కాలంగా వరస దొంగతనాలకు పాల్పడుతూ ఒకే రోజు 5నుండి 6ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. చిన్నమెట్‌పల్లి, ఇబ్రహీంపట్నంలోని గోదూర్ గ్రామంలో దొంగతనాలు చేయడంతో మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ రాజశేఖర్‌రాజు ఆధ్వర్యంలో జగిత్యాల సీసీఎస్ సీఐ నాగేశ్వర్‌రావు, మెట్‌పల్లి సీఐ శ్రీను సహకారంతో స్పెషల్ టీం, కోరుట్ల ఎస్సైలు సతీష్, శ్యామ్‌రాజ్, మేడిపల్లి ఎస్సై సుధీర్‌రావు, కథలాపూర్ ఎస్సై రాయచంద్రం, మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్‌లతో పాటూ సీసీఎస్ సిబ్బందితో ఏర్పాటు చేసి దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను, అట్టి దొంగలించిన సొమ్మును కొన్నటువంటి మరోక వ్యక్తిని పట్టుకున్నట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లా సిర్‌పూర్‌కు చెందిన జాదవ్ జయరాం, జాదవ్ పండ్లిక్, నారాయణకేడ్‌కు చెందిన అవుసాల వర్ధన్ అను ముగ్గురు నేరస్థులను పట్టుకొని కోరుట్ల ముందు హాజరు పరచ నున్నా మన్నారు. ఇద్దరు నేరస్తులు జగిత్యాల జిల్లాలో 15దొంగతనాలకు పాల్పడి 845గ్రాముల బంగారం, 1580 గ్రాముల వెండితో పాటూ రూ. 2లక్షల 60వేల నగదు ఎత్తికెళ్లా రన్నారు. దొంగలను పట్టుకో వడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను అభినందించారు.




## డ్రమ్ సీడర్ పద్ధతి లభదాయకం

**-డిఏఓ ఆదిరెడ్డి**

రామగిరి, డిసెంబర్02, ప్రభాతవార్త



వరిలో డ్రమ్ సీడర్ (వెదజల్లే) పద్ధతిలో పంటల సాగు చేయడం ద్వారా రైతులకు పంటల రాబడిలో లాభదాయకంగా ఉటుందని జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి శుక్రవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని ఆదివారంపేట్ గ్రామంలోని రైతు కిషన్‌రెడ్డి డ్రమ్ సీడర్ (వెదజల్లే) పద్ధతిలో పంటల సాగు చేస్తున్న విధానంను రామగిరి మండల వ్యవసాయాకారి ఏఓ భూక్య మోహన్ సూచనలతో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో డ్రమ్ సీడర్ (వెదజల్లే) పద్ధతిలో వరి పంటల సాగు ద్వారా రైతులకు పంటలల్లో రాబడిలో లాభదాయకంగా ఉటుందన్నారు ఈ పద్ధతిలో ప్రతి రైతు సాగు చేయడంకు ఆలవాటు చేసుకోవాలన్నారు. వరి నారు పెంచి సాగు చేయడం ద్వారా ఎకరాకు 25నుంచి 30కిలోలు వరి విత్తనం అవసరం పడుతుందని, డ్రమ్ సీడర్ పద్ధతి విధానంలో సాగు చేయడం వల్ల ఎకరాకు 10నుంచి 15కిలోల వరి విత్తనం సరిపో తుందన్నారు. దీంతో రైతుకు అన్ని విధాలుగా లభదాయకమన్నారు. ప్రతిరైతు వరిలో డ్రమ్ సీడర్ (వెదజల్లే) పద్ధతిపై అవగాహణ పెంచుకొని సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఈశ్వర్, తదితరులు రైతున్నారు

## ట్రేడ్స్‌మెన్స్ ప్రమోషన్లో నిబంధన తొలగించాలి-ఏఐటీయూసీ

రామగిరి, డిసెంబర్02, ప్రభాతవార్త




సింగరేణిలో పని చేస్తున్న ట్రేడ్స్‌మెన్ (ఈఎండి, గ్రేడ్)లకు కల్పించే ప్రమోషన్లో యాజమాన్యం పెడుతున్న నిబంధన తొలగించాలని ఏఐటీయూసీ నాయకులు గంగా ధర్, ఎంఆర్సీ రెడ్డిలు డిమాండ్ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలం లోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఏఐటీయూసీ కేఎల్ మహేంద్ర భవన్ సెంటీనరీకాలనీలో వారు మాట్లాడారు. సింగరేణిసని చేస్తున్న ట్రేడ్స్‌మెన్ (ఈఎండి,గ్రేడ్)లకు కల్పించే ప్రమోషన్లో విషయంలో ఐదు సంవత్సరాల్లో 60 మాస్టర్లుకు (విధులకు గైర్హాజరు, ఆబ్సెంట్) ఉంటే వారికి ప్రమోషన్ ఇవ్వకపోవడం నిబంధనను వేంటనే తొలగించాలన్నారు. అదే విధంగా ట్రేడ్‌మెన్స్ (ఈఎండి,గ్రేడ్)లకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వేజ్‌బోర్డు అమలు ఆలస్యమైతున్న క్రమంలో డిపిఈగైడ్‌లైన్స్‌కు సంబంధం లేకుండా చూడాలన్నారు. చలి తీవ్రత పెరుగుతోందని దీనిని యజమాన్యం గుర్తించి కార్మికులందరికి రెయిన్ షటర్లును అందించాలని ఎంఆర్సీ రెడ్డి (మందల రామచంద్రారెడ్డి, గంగాధర్‌లు డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న దత్తాత్రేయ పారాయణం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో దత్త జయంతి మహోత్సవాల్లో భాగంగా కొనసాగుతున్న పారాయణం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు గణపతిపూజ, దత్తహోమం నిర్వహించారు. ఈ దత్తాత్రేయ పారాయణంలో సుమారు 150మంది భక్తులు పాల్గొని పారాయణం చేయగా, పారాయణ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చిదురాల భూమయ్యా, నిర్వాహకులు విద్యాసాగర్, పురుషోత్తమరావు, కోటగిరి నాగభూషణం, పోతని ప్రవీణ్, లక్ష్మయ్య, అర్చకులు రమేష్‌శర్మ, వినయ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# విజ్ఞానంతో మూఢనమ్మకాలు అంతం

## విద్యార్థి దశలోనే సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి

### "సైన్సు-మూఢనమ్మకాలు" అనే అంశంపై అవగాహన కల్పించిన భానానార రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

విజ్ఞానంతో మూఢనమ్మకాలు అంతమవుతాయని, అప్పుడే దేశంలో జ్ఞానం వర్ధిల్లుతుందని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ పేర్కొన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగదామునిపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మధుసూదన్ అధ్యక్షతన



"సైన్సు-మూఢనమ్మకాలు" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో మంత్రాలు,మహిమలు,దయ్యాలు భూతాల పేరుతో భూత వైద్యులు,దొంగ స్వాములు అమాయకులైన ప్రజలను ఆర్థికంగా సామాజికంగా దోపిడి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రాలు మహిమలను విశ్వసించ కూడదన్నారు. విద్యా ర్థులు విద్యార్థి దశలోనే సైన్స్ పై అవగాహన పెంచుకొని మూఢ నమ్మకాలను వీడాలని,దొంగ స్వాములు బాబాలు భూత వైద్యులు మూఢనమ్మకాల పేరుతో చేసే మోసాలను ఇంద్రజాల ప్రదర్శన ద్వారా విద్యార్థుల ముందు నరేష్ ప్రదర్శించారు. కత్తిని కడుపులోకి దించుకోవడం, నీటిలో రంగులు సృష్టించడం, ఇసుక నుండి కాయిన్స్ తీయడం, నోట్లో మంటలు లేపడం,విద్యార్థి చేతిపై కిరోసిన్‌తో కాల్చడం, ఇనుప చువ్వ నాలుకకు గుచ్చుకోవడం, వేపాకులపై నీటితో మంటలు లేపడం,ఉరితాడు మాయం చేయడం, లాంటి అనేక ప్రద ర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, శ్రీమతి, కుమార్,శ్రీకాంత్, అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## మోరపల్లిలో సామూహిక శ్రీమంతాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం మోరపల్లి అంగన్వాడీ-2 కేంద్రంలో శుక్రవారం సామూహిక శ్రీమంతాలు,అన్నప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ బొల్లె సత్యమ్మ గంగారాం,ఎంపిటిసి కర్న భూమరెడ్డి ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు,పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరు తప్పక తీసుకోవాలని,అలాగే అంగన్వాడీ టీచర్లు ఇచ్చే సలహాలు పాటించాలని సూచించారు.ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ్మోహన్,గ్రామ కార్యదర్శి రాజారెడ్డి,ఏఎన్ఎం శిరీష,అంగన్వాడీ టీచర్లు,సంకోజు పద్మారాణి,జమున,ఆశా కార్యకర్తలు సత్యవాణి, రేవతి పాల్గొన్నారు.

## ఓడేడు ప్రభుత్వ పాఠశాలకు ప్రహారీ నిర్మాణం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఓడేడు ప్రభుత్వ పాఠశాల ప్రధాని రహాదారి పక్కన గోడ నిర్మాణం పనులను సర్పంచ్ బక్కారావు ప్రారంభించారు. గోడ లేక ఎదురవుతున్న సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల సర్పంచ్ బక్కారావు, పంచాయతీ కార్యదర్శి స్వప్నకు తెలియ జేశారు. దీంతో స్పందించిన సర్పంచ్ బక్కారావు వార్డు సభ్యుడు చిరంజీవికి పనులు అప్పగించగా శుక్రవారం నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. సమస్యపై వెంటనే స్పందించి పరిష్కరించిన సర్పంచ్‌కు ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృత్జతలు తెలిపారు.

## మానకొండూర్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. బీజేపీ హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గౌతంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, నాయకులు కత్తి ప్రభాకర్‌గౌడ్, భాషాబోయిన ప్రదీప్‌యాదవ్, మార్కొండ రమేష్‌పటేల్, బుధ్దుల తిరుపతి, ఎండి షకీల్, మర్రి అంజి, బల్ల అంజి, మద్ది రాకేష్, కత్తి రాకేష్‌గౌడ్, బుర్ర అభి, కనుకుంట్ల శంకర్, కొమ్ము అశోక్‌చ సురేందర్‌రెడ్డి, మోటం వెంకటేష్, చిలుక హరీష్‌కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్బీఐ ఎడిబి బ్రాంచిలో సిబిఆర్‌యం సమావేశం

జగిత్యాల,ప్రభాతవార్త :



ఎస్బీఐ ఎడిబి జగిత్యాల బ్రాంచి పరిధిలో గల గ్రామాల స్వశక్తి సంఘాలకు అర్హతను బట్టి 1 లక్ష రూపాయల నుండి 20 లక్షల రూపాయల లింకేజి ఇవ్వడం జరుగుతుందని బ్రాంచి చీఫ్ మేనేజర్ కాశీరం అన్నారు.శుక్రవారం బ్రాంచిలో సిబిఆర్‌యం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాలకు పెద్ద ఎత్తున ఋణాలు ఇవ్వడం జరుగుతుందని,ప్రతినెల కోటి నుండి 2 కోట్ల లింకేజి ఇవ్వడం జరుగుతుందని, అలాగే పిఎమ్‌యంఇ కింద సబ్సిడీ ఋణాలు ఇవ్వడం జరుగుతుందని అందుకోసం సంబంధిత డాక్యుమెంట్లు బ్యాంకులో ఇవ్వాలని, ఇందుకోసం మండల సెర్ప్ సిబ్బంది సహకారం తీసుకోవాలని అన్నారు.సెర్ప్ ఎపియం వి.గంగాధర్,సిసిలు సాగర్,రవీంధర్,సంతోష్,తిరుపతి,బ్రాంచి పరిధిలో గల గ్రామాల విఓఏలు పాల్గొన్నారు.

## వడ్ల డబ్బులు పడక రైతులు విలవిల

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి రైతన్నలు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలైన ఐకేపీల ద్వారా అమ్ముకుని పదిహేను రోజులు దాటినా కూడా అకౌంట్లలో వడ్ల డబ్బులు పడక పోవడంతో పంట పెట్టుబడికి చేసిన అప్పులు తీర్చలేక రైతన్నలు విలవిల లాడుతున్నారు. డబ్బులు చేతికొస్తే చేసిన అప్పులు తీర్చి మిగిలిన డబ్బులను ఏసంగికి పెట్టుబడికై ఉపయోగించాలని రైతులు ఆరాటపడుతుంటే, రైతుల పక్షపాతి అని చెప్పుకొనే తెలంగాణ ప్రభుత్వం మాత్రం వారి గోడును అర్థం చేసుకోలేక పోతుందని వాపోతున్నారు. ఇకనైనా ప్రభుత్వం రైతుల గోడును అర్థం చేసుకొని వారి అకౌంట్లలో వడ్ల డబ్బులు తొందరగా పడేలా చర్యలు తీసుకోవాలని ప్రాధేయ పడుతున్నారు.

## బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న వోరెం జయచందర్

### -విరాళంగా రూ.10వేలు అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న మహాలక్ష్మి, భూలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకుడు వోరెం జయచందర్ శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్టకోసం జయచందర్ విరాళంగా రూ.10వేలు గ్రామ ప్రజాప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి షకీల్, బావుపేట శ్రీనివాస్, గ్రామ బూత్ అధ్యక్షుడు శానగొండ రవి, దురుమట్ల వీరస్వామి, కున కనకయ్య, బెతి శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంపెల్లి హన్మండ్లు నియామకమైన సందర్భంగా శుక్రవారం మండల ప్రజాప్రతినిధులు,నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అయిన హన్మండ్లుకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని,ప్రభుత్వ పథకాలలో కూడా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్ని వర్గాల ప్రజలకు సరైన న్యాయం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య,జడ్పిటిసి గోస్కుల జలేంధర్,ప్యాక్స్ చైర్మన్ డాక్టర్ సుంకిసాని రాజసుమన్‌రావు,టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బొల్లెం రమేష్,గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల బిజెపి ఉపాధ్యాక్షురాలుగా అంజలి నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కట్ట మహేష్ సమక్షంలో గొల్లపల్లి మండల బిజెపి పార్టీ ఉపాధ్యాక్షురాలుగా దొనకొండ అంజలి నియామక ఉత్తర్వులు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యం,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏలేటి స్వామిరెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షురాలు శిరీషా,మండల కార్యదర్శి సంకటి గంగరాజం,అధిక సంఖ్యలో గొల్లపల్లి మండల బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన శిశిరకు ఎమ్మెల్సీ అభినందన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఎంబిబిఎస్‌లో సీట్ సాధించిన జగిత్యాల పట్టణానికి చెందిన శిశిరకు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అభినందించారు.శుక్రవారం న్యాయవాది గంగారెడ్డి,సీపతి శ్రీనివాస్,శిశిర ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా విద్యార్థిని శిశిరకు జీవన్‌రెడ్డి అభినందించారు.

మెటుపల్లి వార్త

# ముంపు గ్రామస్తులకు భరోసా కల్పించని ప్రభుత్వం భరోసా

## ప్రజలకు పురావా ప్యాకేజి ప్రకటించాలి

### -కాంగ్రెస్ ఎమ్మెల్సి జీవన రెడ్డి

ప్రభాతవార్త,గంగాధర..

గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వార్ ముంపు గ్రామస్తులకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని కాంగ్రేస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామస్తులను శుక్రవారం కాంగ్రేస్ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యంతో కలిసి రిజర్వార్‌ను పరిశీలించి మాట్లాడారు. 5 నెలలు గడుస్తున్న ఇంజనీరింగ్ అధికారులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు.



ఇంతవరకు ఎవరు రాలేదని అన్నారు. ముంపు గ్రామస్తులకు పురావాస ప్యాకేజి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి మరోసారి జరిగితే నష్టం ఎవరు బర్తి చేస్తారని అన్నారు. ముంపు గ్రామస్తులు తమ బాధలను వెళ్లబోసుకున్నారు. తమ బతుకులతో ఆడుకుంటున్నారని అన్నారు. ఇస్తారుపల్లి గ్రామస్తులకు ఇండ్ల స్థలాలు చూపిస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టూ నీళ్ళు ఉండి నెలరోజులు ఇబ్బంది పడ్డాం అన్నారు. ఇండ్లు కూలిపోయిన ఎవరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్య కమంలో కాంగ్రేస్‌పార్టీ మండ లాధ్యక్షులు పురుమల్ల మనోహర్, బ్లాక్‌కాం గ్రేస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చన్న, నాయకులు కోల ప్రభాకర్, కరీం , శ్రీనివాస , రాజేశం,శంకర్,మహేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల గ్రామంలో అంబేడ్కర్ భవనం నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని 9.20 లక్షల రూపాయలతో భూమి పూజ చేయడం జరిగింది. ఇప్పటి వరకు కొడిమ్యాల గ్రామానికి 60 లక్షల రూపాయల పలు అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగింది. కొడిమ్యాల గ్రామ పంచాయతి పరిధిలో అవసరమైన అభివృద్ధికి నిధులు త్వరలో మంజూరు చేయిస్తాను. 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేసాము. మండలము అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం, గతంలో బీసీ కాలనీ వాసులకు గతంలో పట్టాలు ఇచ్చారు, కానీ వారికి స్థలం చూపించలేదు వారికి సర్వే చేసి స్థలం మంజూరు చేసి 134 మందికి అందజేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్వర్ణలత, జడ్‌పిటిసి ప్రశాంతి, వైస్ఎంపిపి ప్రసాద్, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు కృష్ణారావు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగరావు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించండి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఆకుల సమ్మయ్య బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నాడని, నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన వైద్యంకు దాతలు ముందుకు వచ్చిన ఆర్థిక సహాయం అందించాలని సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ కోరారు. శుక్రవారం బాధితున్ని ఆయన పరామర్శించారు. సమ్మయ్య ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యపై అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం తనవంతు సహాయ, సహకారాలు అందజేస్తానని, దాతలు కూడా ముందుకు వచ్చి నేరుగా సహాయం అందించాలని కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన గోధూర్ గ్రామాభివృద్ధి కమిటి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఇబ్రహీం పట్నం మండలం గోధూర్ గ్రామాభివృద్ధి కమిటి కార్యవర్గ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావును మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన గోధూర్ గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటి అధ్యక్షుడు బూరం సంజీవ్, కమిటి సభ్యులు గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ సంగ శ్రీనివాస్, కా ్యషియర్ గడ్డం స్వామి పాల్గొన్నారు.

## విదార్థులకు పోషకాహారం

కొడిమ్యాల ప్రభాత వార్త:



శ్రీసత్యసాయి ట్రస్టు అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో నియోజక వర్గంలో ప్రభత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థి ఆకలితో ఉండద్దు అని ట్రస్ట్ వారు రాగిజావా ఉదయపు ఉచిత పోషకాహారం, పానీయాలు మన నియోజక వర్గంలో కొడిమ్యాల, మల్యాల 85 పాఠశాలలో 6500 మందికి న్యూట్రిషన్లు అందజేస్తున్నారని ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ బోయినిపల్లి వినోద్‌కుమార్ చొరవతో కొడిమ్యాల ప్రభుత్వ పాఠశాలలో రాగిజావా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంపిపి స్వర్ణలత, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సెంట్రల్ కమిటి మెట్‌పల్లి అధ్యక్షుడిగా ఖుతుబోద్దిన్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలో ముస్లిం సెంట్రల్ కమిటి ఎన్నికలు శుక్రవారం జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో కమిటి అధ్యక్షుడిగా ఖుతుబోద్దిన్ ఎన్నిక య్యారు. కాగా ఖుతుబోద్దిన్ 46 ఓట్లతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సంద ర్భంగా నూతన అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ మాట్లాడుతూ కమిటి అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే తన నియమకానికి సహకరించిన కమిటి నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సెంట్రల్ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 24గం.ల విద్యుత్ సరఫరా చేయాలని డిఇ ట్రాన్స్‌కోకి కాంగ్రెస్ వినతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

జగ్గాసాగర్ గ్రామంలో వ్యవసాయానికి 24గం.ల 3 ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ కాంగ్రెస్ కిషన్‌సెల్ మండలాధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం డిఇ ట్రాన్స్‌కో విద్యుత్ ఆధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి 24గం.ల విద్యుత్ సరఫరా అందిస్తున్నామని చెబుతున్నారే తప్ప వాస్తవానికి 12గం.లు విద్యుత్ సరఫరా సరిగా కావడం లేదని తెలిపారు. ఖరీప్ సీజన్‌లో వర్షాలు పడ్డాయి కాబట్టి 12గం.ల విద్యుత్ సరఫరాతో సరిపెట్టుకున్నామని ఇప్పుడు రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో యాసంగి పొలాలు తడవాలంటే రాత్రి పూట 12గంలు, పగటి పూట 12గం.లు మొత్తం 24గం.ల విద్యుత్ సరఫరా అందజేసి రైతులను ఆదుకోవాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్, జనార్ధన్‌రెడ్డి, లింగారెడ్డి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా కాంపెల్లి

గోదావరిఖని, ప్రభాతవార్త.



టిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా కాంపెల్లి సతీష్ నియమితులయ్యారు. పెద్దపల్లి జిల్లా తెరాసా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శుక్రవారం టిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా కాంపెల్లి సతీష్‌ను నియమిస్తూ ఉత్తర్వులను అందజేశారు. తెరాసా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు, నియమించినందుకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు, సహకరించినందుకు మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌కు, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావుకు, మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ పెంట రాజేష్, లక్ష్మీనగర్ పట్టణ కమిటీ అధ్యక్షులు నూతి తిరుపతికి ఈ సందర్భంగా కాంపెల్లి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌లో నేరుగా ఫిర్యాదు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడును

### -మెట్‌పల్లి సిఐ కె.లక్ష్మినారాయణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఫిర్యాదు దారులు పోలీస్ స్టేషన్‌లో నేరుగా ఫిర్యాదు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని మెట్‌పల్లి సిఐ లక్ష్మి నారాయణ తెలిపారు. శుక్రవారం మెట్‌పల్లి నూతన సిఐగా కె.లక్ష్మినారాయణ పదవి బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా నూతన సిఐ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు ఎవరు దళారులను, మధ్యవర్తులను నమ్మరాదని మెట్‌పల్లి సర్కిల్ పోలీస్ వారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రక్షణే ధ్యేయంగా పనిచేయబడునని తెలిపారు. గతంలో అవాంఛనీయ సంఘటనకు కారణమైన వారిని గుర్తించి వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచబడునని తెలిపారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని సైబర్ మోసాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలకు అనవసరంగా ఫోన్లు ఇవ్వరాదని, వివిధ సోషల్ మీడియాలో వచ్చే అనవసరమైన లింక్‌లను ఓపెన్ చేయకుండా ఒటిపిలను ఎవరితో షేర్ చేయరాదని తెలిపారు. లోన్ యాప్స్‌కు జోలికి పోరాదన్నారు. ఒకవేళ ఎవరైనా లోన్‌యాప్‌కు బాధితులైతే వెంటనే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. ప్రతిరోజు సర్కిల్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, వెహికల్ చెకింగ్, ఓపెన్ డ్రింకింగ్ కండక్ట్ చేయనున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో ఎవరు మద్యం సేవించరాదని, మద్యం సేవించి బైక్ నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక చొరవ తీసుకోబడునని తెలిపారు.

# టాస్క్ పోర్స్ కమిటిలను వెంటనే రద్దు చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




ప్రాథమిక పాఠశాలలో జిల్లా అకాడమిక్ టాస్క్ పోర్స్ ని వెంటనే రద్దు చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎవో గంగయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ గణితంలో కనీస అభ్యసన సామర్థ్యల సాధనకై ఫౌండేషనల్ లీడర్స్ అండ్ నూమరసి పేరుతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం అమలు పర్యవేక్షణకై ఏర్పాటు చేసిన జిల్లా అకాడమిక్ టాస్క్ పోర్స్ కమిటిలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మానసిక వేదనకు గురి చేస్తున్నరని అన్నారు. మెజర్టీ ప్రాథమిక పాఠశాలలో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పని చేస్తు న్నారని అన్నారు. పదోన్నతులు కల్పిం చాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, అరుందతి, సత్య నారయణ, చక్రపాణి, రాజేశ్వరరావు, సదానందం, సుజాత, అశోక్, తిరుపతి, జీవన్, రాజేశం, వేణు, శ్రీనివాస్, విష్ణుప్రసాద్, పర్శురాంలు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి.నడ్డా జన్మదిన వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు సురభి నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసిన ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా నుండి బీజేపీ జాతీయ అధ్యక్షునిగా ఎదిగి కార్యకర్తలకు నిరంతరం చైతన్యాన్ని నింపుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాస్‌రావు, ఇందూరి తిరుమలవాసు, టివి.శేఖర్, గుద్దేటి రాజేందర్, సొరుపాక రమేష్, నవీన్, రంజిత్, సాయిచంద్, రాజేందర్, నారాయణ, శ్రవన్, అశోక్, వినయ్, నాగరాజు, విఘ్నేష్, ప్రశ్యాంత్, శ్రీనివాస్, నగేష్, మనోజ్, రమణ, బీజేపీ, బీజేవైయం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి ఒక వరం

- ఎమ్మెల్సీ

వీణవంక, ప్రభాత వార్త:



కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ హాజరై 56 లక్షలపై చిలుకు రూపాయాలను 56 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దేనని, అందుకుగాను ఇలాంటి నాయకుడు మళ్ళీ సిఎం కావాలని, అందుకు గాను ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లో అండదండగా ఉంటూ పార్టీని బలోపేతం చేస్తూ తిరిగి ఈ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరింత అభివృద్ధి జరగాలంటే సిఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ రాజయ్య, ఎంపిడివో శ్రీనివాస్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సర్పంచులు నీల కుమార్, ముత్తయ్య, నర్సయ్య, చదువు లక్ష్మి మహేందర్ రెడ్డి, రమేష్, సారయ్య, ఎంపిటిసిలు రాంచందర్, సంజీవ రెడ్డి, రజిత పుల్లారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణం పనుల పరిశీలన

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఐత్‌పల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ క్రీడా ప్రాంగణం పనులు ప్రారంభించారు. క్రీడా ప్రాంగణం పనులను పెగడపల్లి ఎంపిడివో పుల్లయ్య పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్య, ఎపివో వేణు, ఈసీ రమాకాంత్ తదితరులు ఉన్నారు.

## ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలి

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పాలకుర్తి, ప్రభాతవార్త.



ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అభిప్రాయపడ్డారు. బసంత నగర్‌లో శుక్రవారం జనని మహిళా సమాక్య భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఎమ్మెల్యే చందర్ ఆకాంక్షించారు. హిందూ సంప్రదాయంలో మొదటి నుంచి మహిళలది అగ్రస్థానమని, అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మహిళల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే చందర్ అన్నారు. వారి సంక్షేమం, భద్రత కోసం నపలు పథకాలను తీసుకు రావడం జరిగిందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. నెలకొల్పుతున్న సందర్భాన్ని ఎమ్మెల్యే చందర్ ప్రస్తావించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లలిత, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, ఎపిఎం సదానందం, సిసి రాంబాబు, సర్పంచ్‌లు మల్కా చంద్రకళ రామస్వామి, కట్టెకోల వేణుగోపాల్ రావు, దుర్గం జగన్, తెరాసా మండల అధ్యక్షులు ఇంజపురి నవీన్, ఇతర నాయకులు తంగెడ అనిల్ రావు, బొల్లెపల్లి విష్ణు, నెర్వట్ల తిరుపతి, బడుగు మహేందర్, మడిపల్లి రాజమౌళి, పలు గ్రామాలకు చెందిన మహిళలున్నారు.

## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



డిసెంబర్ 7న జగిత్యాల జిల్లా కేంద్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ పర్యటన నేపథ్యంలో మోతె రోడ్డులో నిర్వహించినున్న బహిరంగ సభ ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌తో పరిశీలించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.




## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి

పెగడపల్లి - ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 7 న జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనే సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి అన్నారు. పెగడపల్లి మండల కేంద్రం లోని టిఆర్ఎస్ కార్యాలయంలో సీఎం సభను విజయవంతం చేసేందుకు నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి సీఎం సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నంచర్ల, నందగిరి సింగల్‌విండో చైర్మన్లు మంత్రి వేణు గోపాల్, కర్ర భాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు మాదారపు కర్ణాకర్ రావు, సురేంధర్ రావు, తోట మోహన్ రెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, ఇనుగండ్ల మోహన్ రెడ్డి, నెరువట్ల బాబుస్వామి, ఇరుగురాల అజేయ్, బొమ్మెన స్వామి, భాస్కర్ రెడ్డి, రవి, షేక్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన పూర్తి చేయాలని ధర్నా

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని సిరికొండ-తక్కలపల్లి వాగుపై గల వంతెన పూర్తి చేయాని డిమాండ్ చేస్తూ తక్కలపల్లి గ్రామస్థులు ధర్నా నిర్వహించారు. గత 8సంవత్సరాల నుండి ఈ బ్రిడ్జి పనులు మొదలుపెట్టి ఇప్పటికీ పూర్తి చేయని ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎమె మ్మెల్యే దక్కుతుందన్నారు. ఈ బ్రిడ్జిని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సుమారు 3గంటల పాటూ ధర్నా చేపట్టగా, ఈ ధర్నాకు కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ ఆది శ్రీనివాస్, మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నరేష్‌రెడ్డి, అజీం, లింగారెడ్డి, శంకర్, సంజీవ్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మిట్టపల్లి ప్రకాష్‌లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌లకై దరఖాస్తులు చేసుకోవాలి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి, కోర్కల్ గ్రామాలలోని ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి రెండు పడకల గదుల ఇళ్ళకై లబ్ధిదారులు ఎంపిక కొరకు దరఖాస్తులు నేటి నుండి 4వ తేది వరకు రెండు రోజులు గ్రామపంచాయతీల నందు స్వీకరించబడునని, కావున పోతిరెడ్డిపల్లి, కోర్కల్ గ్రామాల ప్రజలు విషయాన్ని గమనించి అవకాశం సద్వినియోగం చేసుకోగలరని తహశీల్దార్ తెలిపారు.

# అర్హత గల ప్రతీ ఒక్కరూ పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి






**- సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితేష్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటరు సవరణ జాబితా 2023 రూకల్పనలో అర్హత గల ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితేష్ కుమార్ వ్యాస్ సూచించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి ఆయన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో, జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో పెద్దపల్లి సమీకృత జిల్లా కలె క్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి అర్హులకు ఓటు హక్కు కల్పించాలని, అన్ని వర్గాల ప్రజల, యువత తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, సదరు వెబ్‌సైట్ ద్వారా, ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం ఉందని తెలిపారు. ఫారం 6 నింపి కొత్త ఓటరు నమోదు, 6 బితో ఆధార్ లింక్ చేసుకోవాలని, ఫారం 8 నింపి ఓటరు కార్డులో మార్పులు, సవరణలు చేసుకోవాలని, చేర్పులు, మార్పులపై చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ వెంకట మాధవ రావు, ఎస్‌డిసి నర్సింహమూర్తి, సంబంధిత అధికారులు, ఎలక్షన్ డిటీ ప్రవీణ్ తదితరులున్నారు.

# బొటానికల్ గార్డెన్ సందర్శన




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్థానిక గాయత్రి జూనియర్ కళాశాల సైన్స్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా పట్టణంలోని చింతలవాడకు చెందిన ఫతతీఖ్, యాస్మీన్ దంపతుల ఇంటిని సందర్శించారు. వీరు సుమారు 6వేలకు పైగా వివిధ రకాల మొక్కలను పెంచుతూ తమ ఇంటినే ఒక ఉద్యానవనంగా మార్చడం పట్ల విద్యార్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొన్నారు. విద్యార్థులకు వివిధ రకాల మొక్కలను పరిశీలించి వివరాలను వారి బాటనీ లెక్చరర్ ద్వారా నోట్‌బుక్‌లో నోట్ చేసుకోవడం జరిగింది. విద్యార్థులు దీన్ని బొటానికల్ ట్రిప్‌గా భావించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులున్నారు.

# కార్పొరేట్, పెట్టుబడిదారులకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తుంది

**- దేశ సంపదను కొల్లగొడితే సీపీఐ చూస్తూ ఊరుకోదు**

**- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



**మానకొండూర్, ప్రభాతవార్త :** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ, బీజేపీ ప్రభుత్వం 8ఏళ్ల పాలనలో ప్రైవేటు కార్పొరేట్, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కొల్లగొట్టాలని చూస్తున్నదని అలాంటి చర్యలను సీపీఐ చూస్తూ ఊరుకోదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని పద్మావతి కళ్యాణపండపంలో భారత కమ్యూనిస్టు పార్టీ మానకొండూర్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొనగంటి కేదారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చాడ వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రోజురోజుకు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ దేశంలోని సంపాదనంతా కొంతమంది కార్పొరేట్, పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించే ప్రక్రియ కొనసాగిస్తుందని, దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలైనటువంటి రైల్వే, బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ విమానయానంలాంటి అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం దుర్మార్గమని, దేశ సంపద కొంతమంది చేతుల్లోకి కేంద్రీకృతమైపోతుందని, ఆదాని, అంబానీ లాంటివారు ప్రపంచ కుబేరుల్లో స్థానం సంపాదించుకున్నారంటే ప్రభుత్వం వారికి ఏవిధంగా సహకరిస్తుందో దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న భారత్‌లో రాజ్యాంగ సూత్రాలను ప్రక్కన పెట్టి ఆర్ఎస్ఎస్ బీజేపీ ఏజెండాలను అమలు పరచడమే ధ్యేయంగా బీజేపీ పాలకులు పనిచేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కూలగొడుతూ ఆయా పార్టీలోని వారిని బెదిరించడానికి ఐటీ, ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను దుర్వినియోగం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుందని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు దాడులు జరపడం లేదో కేంద్రంలోని పాలకులు స్పష్టం చేయాలని ప్రభుత్వాలను కూల్చడం ఎమ్మెల్యేలను, ఎంపీలను కొనుగోలు చేయడంలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సరైంది కాదని, అవినీతిపరులు బీజేపీలోకి వెళ్లగానే నీతిమంతులు ఎలా అవుతారె బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా నేరపూరిత చరిత్ర కలిగి నేరారోపణలు ఎదుర్కొంటున్న దాదాపుగా 5907మంది రాజకీయ నాయకుల కేసులు కోర్టులో పెండింగ్లో ఉన్నాయని, న్యాయవ్యవస్థ తక్షణమే వాటిని పరిష్కరించాలని అప్పుడే కోర్టులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. దేశంలో మతోన్మాద బీజేపీని అడ్డుకునేపందుకే రాష్ట్రంలో టీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తున్నామే తప్ప ప్రజాసమస్యలపై పోరాటాలు నిరంతరం కొనసాగుతయాని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకవెళ్లడంతో పాటు వాటి పరిష్కారానికి కూడా సలహాలు సూచనలు ఇస్తామని ప్రభుత్వం వినకపోతే పోరాటం పత్పదని హెచ్చరించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంటస్వామి మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలో సీపీఐకి ఒక చరిత్ర కలిగి ఉన్నదని దేశ స్వాతంత్రం కోసం నిజాం నవాబులకు వ్యతిరేకపోరాడిన చరిత్ర కలిగిన బద్దం ఎల్లారెడ్డి లాంటి గొప్ప నాయకులు ఉన్న ఈ నియోజకవర్గంలో సీపీఐ బలోపేతం దిశగా సీపీఐ శ్రేణులు పనిచేయాలని, పార్టీ నిర్మాణాన్ని ప్రజాసంఘాల నిర్మాణాన్ని పెంపొందించుకొని ఈనెలఖరులోగా అన్ని మండలాల్లో మండల స్థాయి జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించుకోవాలని తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని రానున్న రోజుల్లో మానకొండూర్ నియోజకవర్గంలో సీపీఐ పోటీ చేయాడానికి అన్ని విధాలుగా సిద్ధం కావాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిద్దిపేట, రాజన్నసిరిసిల్ల జిల్లాల సీపీఐ కార్యదర్శులు మంద పవన్, గుంటి వేణు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొనగంటి కేదారి, బోయిని అశోక్, టేకు మల్లసమ్మయ్య, బండ రాజిరెడ్డి, పోతిరెడ్డి వెంకట్‌రెడ్డి, మానకొండూర్ తిమ్మాపూర్ శంకరపట్నం బెజ్జెంకి ఇల్లంతకుంట మండలాల కార్యదర్శులు బోయిని తిరుపతి, శ్రీరాముల రామచంద్రం, పిట్టల సమ్మయ్య, బోనగిరి, రూపేష్, మల్లేశం, నాయకులు బ్రామండ్లపెల్లి యుగేందర్, బోనగిరి మహేందర్, సంగం మధు, కిన్నెర మల్లవ్వతో పాటు వివిధ గ్రామాల సీపీఐ కార్యదర్శులు పాల్గొన్నారు.

# హత్య, హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

**వేములవాడ, ప్రభాతవార్త :** 2016, ఆగస్టు 18వ తేదీన పాత కక్షల నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులపై దాడి సంఘటనలో హత్య, హత్య యత్నం కేసులో నిందితులకు యావజ్జీవ శిక్ష విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ సెషన్స్ జడ్జీ తీర్పునిచ్చారు. పట్టణ ఇన్స్‌పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం 2016 ఆగస్టు 18వ తేదీన రాత్రి తిప్పాపూర్ బస్టాండ్ సమీపంలో తిప్పాపూర్ గ్రామానికి చెందిన నలువాల ఉమేష్, బొడ్డు రాజు అనే వ్యక్తులపై పాత పగల కారణంగా సిరిసిల్ల రాజీవ్‌నగర్, ముష్టిపల్లికి చెందిన గూడూరి అనోక్, గూడూరి జాన్ అనే ఇద్దరు వ్యక్తులు కత్తులతో తీవ్రంగా దాడిచేయగా నలువాల ఉమేష్ మరణించగా బొడ్డు రాజు తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ ఘటనపై వేములవాడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 225/2016, యు/ఎస్ 302, 307 ఆర్/డబ్ల్యు 34 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టునందు చార్జ్‌షీట్ సమర్పించగా, సాక్ష్యాధారాలు, వాదనలు పరిశీలించిన అనంతరం శుక్రవారం నాడు ఇద్దరు నిందితులకు యావజ్జీవ శిక్ష రూ.2000లు, 1000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ సెషన్స్ జడ్జి తీర్పు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ ఏవైనా సమస్య ఉంటే పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని, చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# శుద్ధజల నీటితోనే ఆరోగ్యం

**- ప్రతిమ ఫౌండేషన్ అధినేత వికాస్**



**చందుర్తి, ప్రభాతవార్త :** శుద్ధ జల నీటితోనే వ్యాధులు రాకుండా ఉంటుందని ప్రతిమ ఫౌండేషన్ ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ అన్నారు. చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పేద ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో గ్రామాల్లో శుద్ధజల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కరోనా కష్టకాలంలో సంచార వైద్యశాలను ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. మహిళా సాధికారత కోసం ప్రతిమ ఫౌండేషన్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామస్తులు ఐక్యంగా ఉండాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసుకోవాలని, చిరు ధాన్యాలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. వ్యవసాయానికి సాంకేతికత జోడిస్తే బాగుంటుందని సేంద్రియ ఎరువులు వాడాలని, భావితరాలను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. చేనేత, గీత, కుర్మ, కుమ్మరి, మేదరి కుల వృత్తులకు ఆదుకుంటే పర్యావరణం కూడా బాగుంటుందన్నారు. మన దేశంలో నైపుణ్యాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. స్కిల్ ఇండియాను కేంద్ర ప్రభుత్వం స్టార్ట్ చేసిందని, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను మాజీ గవర్నర్ విద్యాసాగర్ చాలా ఏళ్ల క్రితమే నాగారం, రాయికల్, అమ్మక్కపేటలో ప్రారంభించారన్నారు. ఉద్యోగం తీసుకోవడం కాదు, ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మూడు నెలలకు సరిపడా ఉచిత సానిటరీ ప్యాడ్స్‌ను అందజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో కూడా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, డాక్టర్ దీప, గ్రామ సర్పంచ్ అంచ సుమ శ్రీహరిరెడ్డి, ఉపసర్పంచ్ బొజ్జ దేవ రాజవ్వ రాజయ్య, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల బిజెపి వదిలిన బాణం

మొదటి పేజీ తరువాయి...

**వెల్గటూర్,ప్రభాతవార్త:** వైఎస్ షర్మిల బిజెపి వదిలిన బాణం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో చోటు మహారాజ్ ఇగ్లూ థియేటర్‌ను మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వైతేపా అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్ర చేయడంలో అర్థం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వద్దని బలంగా కొట్లాడిన నాయకుల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒకరిని, ఆయన బ్రతికి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని అన్నారు. వైఎస్ షర్మిలకు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కనిపించడం లేదని మంత్రి ప్రశ్నించారు. దేశంలో ఎక్కడైనా ఎవరైనా పార్టీ పెట్టుకొని పార్టీ ఎజెండాతో ప్రజల్లోకి వెళ్లాలి, కానీ షర్మిల కేవలం తెరాస ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రులను,ఎమ్మెల్యేలను అవినీతి పరులని,ప్రశ్నించే ముందు మీ అన్న పాలించే రాష్ట్రంలో ఇక్కడ జరిగే ఏ ఒక్క అభివృద్ధి,సంక్షేమ పథకాలు అక్కడ అమలు అవుతున్నాయా అని మంత్రి కొప్పుల ప్రశ్నించారు.షర్మిల వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని మంత్రి హితవు పలికారు.బండి సంజయ్,రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరుగుతున్న కళ్లులేని కబోదిలా ప్రజలకు అబద్దాలు చెప్పి ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. 82 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు,దానిక్రింద రిజర్వాయర్లు, పంపౌజ్‌లు,పైపులైన్లు,అండర్ టన్నులు,కాలువల నిర్మాణాలు జరిగి 48 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించడం,24 గంటల కరెంటు, రైతుబంధు,ి ఎన్షన్లు,కులాల అభివృద్ధి, సంక్షేమం దేశంలో నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణ వెలుగొందుతుంటే, అభివృద్ధిని ఓర్వలేక కొందరు ప్రజలను తప్పుద్రోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి,జడ్పిటిసి బి.సుధారాణి,యేలేటి కృష్ణరెడ్డి,జగన్మోహన్‌రెడ్డి,జలేంధర్‌రెడ్డి,సింహాచలం జగన్,చల్లూరి రామచంద్రంగౌడ్,గెల్లు శేఖర్,గాజుల మల్లేషం పాల్గొన్నారు.

# సైన్స్‌ఫేర్‌కు అంతా సిద్ధం

**- జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్ధన్ రావు**

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిదిలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ లో నిర్వహించే సైన్స్ ఫేర్‌కు అంతా సిద్ధం చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు తెలిపారు. ఈమేరకు ఏర్పాట్లను పరిశీలించి ఆయన మాట్లాడుతూ నిర్వహణకు అన్ని కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ కరీంనగర్ నుండి ఉ. 9 నుండి 9.30 గంటల మధ్య బస్సులు రుక్మాపూర్ వరకు ఏర్పాటు చేశామని తెలిపారు. సైన్స్ ఫేర్‌లో పాల్గోనే వారికి బోజన వసతి ఏర్పాటు చేశామని అన్నారు. రుక్మాపూర్ స్టేజి నుండి సైనిక్ స్కూల్ వరకు వాహనం సౌకర్యం ఉంటుందనితెలిపారు. పర్యవేక్షణ ఏర్పాట్లునుస్థానిక పాఠశాల



ప్రిన్సిపాల్ లచ్చయ్య ఆద్వర్యంలో జరుగుతున్నాయని అన్నారు. ఏర్పాట్లను చిలుక లింగయ్య, తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఒ స్వరూప, ఏంఇఒ ఎ వేణుకుమార్, లు పరిశీలించారు. ఏర్పాట్ల సమావేశంలో మండలవిద్యాదికార్లు ప్రధానోపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స డిసిఇబి కార్యదర్శి స్వదేశ్‌కుమార్ కోట లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ కెఎస్ అనంతచార్య తదితరులు పాల్గోన్నారు.

# ఏఎల్‌పి నూతన మేనేజర్‌గా జనార్ధన్



**రామగిరి, డిసెంబర్02, ప్రభాతవార్త:** మండలంలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు నూతన మేనేజర్‌గా కోండెం జనార్ధన్ నియమిస్తూ కొత్తగూడెం కార్యలయం నుంచి ఉత్తర్వులను శుక్రవారం విడుదలయ్యావి. వివరాల్లోకి వేళ్ళితే గత సెప్టెంబర్‌లో ఏఎల్‌పి గనికి మేనేజర్‌ను బదిలీ చేసిన యాజమాన్యం మరో మేనేజర్‌ను నియమించిది. అయితే ఆ మేనేజర్ ఆరోగ్యా సమస్యలతో విధుల్లో చేరలేదు. దీంతో "వార్త పత్రికలో" ఇటీవలే బుధవారం "విధుల్లో చేరని ఏఎల్‌పి మేనేజర్" అని ఓ కథనంను ప్రచురించిన విషయం విధితే, కాగా స్పదించిన యాజమాన్యం శుక్రవారం చేప్పట్టిన మైనింగ్ అధికారుల బదిలీల్లో ఎస్ఆర్‌పి, ఓసిపి2లో విధులు నిర్వహింస్తున్న కోండెం జనార్ధన్‌ను మండలంలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టు నూతన మేనేజర్‌గా నియమింస్తూ, అదే విధంగా మరో 11మంది అధికారులను వివిధ ప్రదేశాల్లోంచి మరో ప్రదేశానికి గనులకు బదిలీ చేశారు. బదిలీ అయిన వీరు త్వరలో రిలీవ్ అయ్యి 10లోపు సంబంధిత జీయంలకు రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కోన్నారు.

# అభివృద్ధి నెంబర్ వన్‌గా రామగుండంను నిలుపుతా

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అభివృద్ధి నెంబర్ వన్‌గా రామగుండంను నిలుపుతానని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో 20లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు తెలంగాణ ప్రభుత్వంలో పట్టణాలన్నింటిని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి డివిజన్‌ను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రా వు, కార్పొరేటర్ క్రిష్ణవేణి భూమయ్య, సదయ్య, మేడి నాగరాజు, శ్రీనివాస్, జ్యోతి, దుర్గాప్రసాద్, తిరుపతి, నడిపల్లి త్రివేణి తదితరులున్నారు.

**విశ్వకర్మ భగవానుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి...** విశ్వకర్మ భగవానుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే చందర్ వేడుకున్నారు. శుక్రవారం వలేజ్ రామగుండంలో నూతనంగా ప్రతిష్టించిన విశ్వకర్మ



భగవానునికి ఎమ్మెల్యే చందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మేయర్ అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, కార్పొరేటర్లు కన్నూరి సతీష్ కుమార్,సర్పంచ్ ధర్మాజీ క్రిష్ణ, తెరాసా పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, నాయకులూన్నరు.

# అగ్ని మాపక కేంద్రాన్ని సందర్శించిన మల్యాల ఆల్‌ఫోర్స్ విద్యార్థులు



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రకృతి వైపరీత్యాలతో కలిగే విపత్తులతో పాటు అగ్ని ప్రమాదాల నివారణ చర్యల్లో అగ్ని మాపక కేంద్రాలు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించేందుకు మల్యాల క్రాస్ రోడ్డ్‌లోని ఆల్‌ఫోర్స్ ఈ టెక్స్(ఎన్ఎస్‌వి) విద్యాసంస్థ వార్షిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఫైర్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల, ప్రకృతి వైపరీత్యాలు, వరదల సమయంలో జాగ్రత్తలు వహించాలని, చిన్నపాటి నిర్లక్ష్యం భారీ మూల్యంకు దారితీస్తుందని, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించి వెంటనే అగ్ని మాపక కేంద్రానికి 101 నెంబర్‌కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్‌లోని ఫైర్ ఇంజన్ ద్వారా సిబ్బంది సేవలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక కేంద్రం అధికారి రవీందర్, సిబ్బంది మధు, మల్లేశం, నరేష్, గణేష్, గంగేష్, కాసీంతో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో వరల్డ్ కంప్యూటర్స్ లిటరసీ డే వేడుకలు




**కరీంనగర్ ఎడ్యుకేషన్‌ప్రభాతవార్త** ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం అందరికి చాలా అవసరమని అల్ఫోర్స్ మహిళ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని అల్ఫోర్స్ మహిళ డిగ్రీ,పీజి కళాశాలలో వరల్డ్ కంప్యూటర్స్ లిటరసి డే వేడుకలు నిర్వహించి అల్ఫోర్స్ టెక్‌హబ్‌ని ప్రారంభించారు. కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ యూనవర్సిటీ సిలబస్‌లో లేని అంశాలపై శిక్షణ ఇప్పించేందుకు అల్ఫోర్స్ నిర్వహిస్తున్న టెక్‌హబ్ ఎంతగానో విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. వివిధ అంశాలపై విద్యార్థినిలు ప్రజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాంలో ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపకులు, టెక్‌హబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో అథ్లెటిక్ ఛాంపియన్ షిప్

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో రైస్ అండ్ రన్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 2022 పోటీలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో కాంపిటీషన్ లోగొని ఆవిష్కరించినట్లు తెలిపారు. డిసెంబర్ 17,18 తేదిలలో కాంపిటీషన్స్ బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వయస్సుల వారిగా కేటగిరిలు చేసి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాంలో జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి రాజ్వీర్, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నందేల్లి మహిపాల్, సెక్రటరీ కడారి రవి, పాఠశాల ప్రిన్సిపల్ భబిత విశ్వనాథ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# దళితులకు ఆణిముత్యంలాంటిది దళిత బంధు

**- వేములవాడ అర్బన్ మండలంలో 70 లక్షల విలువ గల 7 యూనిట్లు ప్రారంభం**

**- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు**



**వేములవాడ, ప్రభాతవార్త :** దళితులకు దళితబంధు పథకం ఆణిముత్యం లాంటిదని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ అర్బన్ మండలంలో 70 లక్షల విలువ గల 7 దళితబంధు యూనిట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనుపురం గ్రామంలో డెయిరీ యూనిట్ స్థాపన కొరకు భూమిపూజ, హరిని డీజే సౌండ్స్, కొడుముంజ గ్రామంలో డీజే సౌండ్స్, శ్రీరాజరాజేశ్వర సూపర్ మార్కెట్ సూపర్ మార్కెట్, శాభాష్‌పల్లి గ్రామంలో చీర్లవంచ గ్రామంలో కామాక్యా మాతా సెంట్రింగ్ వర్క్స్, చంద్రగిరి గ్రామంలో శ్రీలక్ష్మి సెంట్రింగ్ వర్క్స్ దళితబంధు యూనిట్లను శాసన సభ్యులు రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని దళితుల యొక్క పట్టుదల, నైపుణ్యం, వారి ఆత్మస్థైర్యాన్ని చూసి దళితబంధు ప్రవేశపెట్టారన్నారు. మొదటి విడతలో నియోజకవర్గంలో ప్రారంభించబడిన వంద యూనిట్లలో సెంట్రింగ్, డీజే సిస్టమ్, టెంట్ హౌస్, డెయిరీ, పల్లె వెలుగు బస్, స్పైసీ ప్రాసెసింగ్, కుట్టు మిషన్ మొదలగు యూనిట్లు ప్రారంభించామన్నారు. రానున్న రోజుల్లో మరో 1500 యూనిట్లకు గాను మొదటి విడతలో మరో 500 పారదర్శకంగా ఎంపిక చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో దళితబంధు ప్రత్యేకమని, దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వాలంబనకు ఈ పథకం ఎంతో కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాల కొండ అరుణ, ఎంపిపి బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఏఎంసి డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# పట్టా పొందిన డాక్టర్ సూద కళ్యాణ్‌కు సత్కారం



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాలకు చెందిన శ్రీసాయి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యులు డాక్టర్ సూద కళ్యాణ్ కుమార్ స్పెయిన్ దేశంలోని కాతోలిక్ యూనివర్సిటీ ఆఫ్ మార్సియా నుండి అడ్వాన్స్ సర్జికల్ ఇంప్లాంటాలజీ విభాగంలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్పెషలిస్ట్‌గా మాస్టర్ డిగ్రీ పట్టాను పొంది నేడు జగిత్యాల పట్టణానికి విచ్చేసిన సందర్బంగా ఆయన హాస్పిటల్ కార్యాలయంలో కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు,డాక్టర్ శ్యామ్ సుందర్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కళాశ్రీ అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ డాక్టర్ కళ్యాణ్ కుమార్ వైద్య వృత్తిలో,సామాజిక సేవలో పేద ప్రజలకు సేవలు అందించి వైద్య వృత్తికి పేరు తేవాలని కొనియాడారు.

# జిఎంకు అభినందనలు తెలిపిన 11వ గని ఆఫీసర్లు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పదవీ బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సింగరేణి ఆర్జీ 1 జిఎంను కల్వల నారాయణను ఆయన ఛాంబర్‌లో జిడికె 11వ గని అధికారులు శుక్రవారం కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మెనేజర్ నెహ్రు, సేఫ్టీ అధికారి సురేష్, సంక్షేమాధికారి రవీందర్, ఇతర అధికారులున్నారు.



## చేపల వేటకు వెళ్లి...

### - ఎగువ మానేరు డ్యామ్‌లో మత్స్యకారుడు మృతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకుని మత స్యకారుడు మృతిచెందిన సంఘటన గంభీరావుపేటలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కొత్తపెల్లి దేవేందర్(40) అనే జాలరి నర్మల మానేరు డ్యాంలోకి చేపలు పట్టడానికి తరచూ వేటకు వెళ్తుంటాడు. అదే క్రమంలో నవంబర్ 30వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు మరికొందరు మత్స కారులతో వెళ్లి ఖుచ్చు, వలలు వేసి వచ్చారు. మరుసటి రోజు వలలకు తీసుకురావడానికి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చారు. సాయంత్రం అయినా దేవేందర్ రాకపోవడంతో చేపలు అమ్మడానికి వెళ్లి ఉంటాడని కుటుంబ సభ్యులు భావించారు. శుక్రవారం ఉదయం 6 గంటలు అయినా ఇంటికి తిరిగిరాకపోవడంతో పక్కింటి వారయిన దుంపల దేవయ్య, మంగలపెల్లి స్వామికి తెలుపగా మానేరు డ్యాం వద్దకు వెళ్లి చూడగా ఎక్స్‌ఎల్ బండి, బట్టలు కనిపించగా అనుమానం వచ్చి నీటిలో చూడగా వల చుట్టుకొని నీటిపై తేలుతూ కనిపించాడు. వల తీసే క్రమంలో కాళ్లకు చుట్టుకుని నీటిలో మునిగి మరణించాడని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా చేసి దర్యాప్తు చేపట్టారు.





## రోడ్డు నిర్మాణంలో విఫలమైన ప్రభుత్వం

### - జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ

*చందుర్తి, ప్రభాతవార్త :*

మేడిపల్లి మండలం మోత్కురావుపేట గ్రామం నుండి చందుర్తి మండల కేంద్రం వరకు రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వం, పాలకులు పూర్తిగా విఫలమయ్యారని జడ్పీ మాజీ చైర్‌పర్స న్, బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ అన్నారు. ఈ రహదారి నిర్మాణం కోసం మేడిపల్లి మండలం పసునూరు క్రాస్ రోడ్డు నుండి చందుర్తి మండల కేంద్రం వరకు పది కిలోమీటర్ల వరకు శుక్రవారం మహాపాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొద్ది సంవత్స రాల నుండి రహదారి నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయన్నారు. అటవీశాఖ అనుమతుల పేరిట రోడ్డు నిర్మాణాన్ని గాలికి వదిలేసారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలు పట్టించుకోకుండా జర్మనీలో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతు న్నారన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలిన ఎమ్మెల్యే రమేష్‌బాబు వెంటనే పదవికి రాజీనామా చేయాలన్నారు. రోడ్డు నిర్మాణపు పనులు ప్రారంభించేంత వరకు పోరాటాన్ని ఆపేది లేదన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతానని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఒగ్గుడోలు కళాకారులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, బిజెపి నాయకులు చందుర్తి, మేడిపల్లి మండల ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

### - తహసీల్దార్‌కు వినతి

*రుద్రంగి, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూంల జాడే లేదని, డివైడర్ రోడ్డు డ్రైనేజీ పనులలో జాప్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత ్వ దవాఖానాలు వెంటనే ప్రారంభించాలని, ఎల్లంపల్లి కాలువ వద్ద రైతులు నడవడానికి బ్రిడ్జిల పనులు చేపట్ట లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, పొదు ్దపొడుపు లింగారెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రం గంగనర్స య్య, వార్డు మెంబర్లు తర్రె లింగం, పల్లి గంగాధర్, గండి నారాయణ, గంధం మనోజ్, దువాక గంగా ధర్, ఇట్టవేని రాజం, బూక్య గణేష్, నాయకులు సనుగుల గంగాధర్, ఒద్దం పు ఆనంద్, అట్టెపెల్లి మల్లేశం, రాజారాం, ధర్న మల్లేశం, పుట్కపు మహేష్‌రెడ్డి, ఎర్రం అరవింద్, పుటుకపు మహిపాల్‌రెడ్డి, రాజారెడ్డి, సుమంత్, రాజారెడ్డి, చెలుకల గంగాధర్, పూదరి మహిపాల్, దాసు, పడాల నందు, అక్కెనపల్లి శ్రీనివాస్, ఒద్దారపు రమేశ్, పడాల శ్రీణివాస్, శీలం మల్లేశం, పర్శయ్య, నర్స య్య, డి.నర్స య్య, బండపెల్లి నర్స య్య, ఎర్రం శ్రీనివాస్, కాదాసు సంజీవ్, దిలీప్, సత్యనాయక్, సన్ని, విజయ్, ఎర్రం సత్తయ్య, రెడ్డి స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిరిసిల్ల ప్యాక్స్ పాలకవర్గ సమావేశం

### - రైతుల కోసం ప్రవేశపెట్టిన తీర్మానాలు ఏకగ్రీవం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం సమావేశం శుక్రవారం ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు రైతుల కోసం ప్రవేశపెట్టిన తీర్మానాలను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా పాలకవర్గ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ప్యాక్స్ పరిధిలో 20 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా మూడు సెంటర్లలో పూర్తిస్థాయి కొనుగోలు జరిగాయని తెలిపారు. మిగతా కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని త్వరగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకొని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే స్థలం అందుబాటులో ఉన్నటువంటి గ్రామాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా రేకుల షెడ్డుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. సిరిసిల్ల పిఎసిఎస్ పరిధిలోని గ్రామాల రైతులకు తెలంగాణ స్టేట్ సీడ్ కార్పోరేషన్ వారు తయారు చేసిన విత్తనాలను అమ్మకానికి తీర్మానం చేశారు. 22 లక్షల రూపాయల దీర్ఘకాలిక రుణాలు(పాడి పశువుల కొనుగోలుకు) సంబంధించిన రుణాలు రైతులకు అందజేయడం జరిగిందని సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో ప్యాక్స్ చైర మ్రన్ బండి దేవదాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, డైరెక్టర్లు బైరి ప్రభాకర్, గడిల సురేష్ కుమార్, పన్యాల ప్రమీల, సత్తు వెంకట్‌రెడ్డి, వెన్నమనేని శ్రీధర్‌రావు, బండి దేవేందర్ యాదవ్, గన్యా నాయక్, సిఈవో బుర్ర నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### -విశ్వహిందూ పరిషత్

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి రోడ్డులో అధిక లోడ్‌తో వెళ్తున్న ట్రాలీ ఆటోను స్థానికులు శుక్రవారం అడ్డుకున్నారు. ఆటోలో కోడెలు ఆవులను గుర్తించి స్థానిక గోశాలకు ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిబంధనలకు విరుద్ధంగా కోడెలు ఎద్దుల తరలింపును విశ్వహిందూ పరిషత్ నాయకులు తీవ్ర ంగా ఖండించారు. బా ధ్యులపై చర్యలు తీసు కోవాలంటూ అధి కారు లను విశ్వహిందూ పరి షత్ జిల్లా కార్యదర్శి గడప కిషోర్‌రావు, గొరిశెట్టి శ్రీనివా స్‌లు డిమాండ్ చేశారు.



## ప్రజాగోసీ బీజేపీ భరోసా ర్యాలీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం బిజెపి నాయకులు ప్రజాగోస-బీజేపీ భరోసా ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని లింగన్నపేట ఎల్లమ్మ దేవాలయం నుండి మొదలైన బైక్ ర్యాలీ మండల పరిధిలోని మల్లారెడ్డిపేట్ మచ్చర్ల కొత్తపల్లి రాజుపేట్, శ్రీగాద, కోళ్లమద్ది, నర్మల, గంభీరావుపేట, పొన్నాలపల్లి, నాగంపేట, దమ్మన్నపేట, మల్లుపల్లి, గోరింటాల, రాజేశ్వరరావునగర్, సముద్రలింగాపూర్ గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ కొనసాగింది. బిజెపి నినాదాలతో నాయకులు బైక్ ర్యాలీ ద్వారా గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు పేరాల శేఖర్, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ఇంచార్జి మోహన్‌రెడ్డి, మల్లారెడి ్డ, రెడ్డవేణి గోపి, మల్లికార్జున్, మండల బిజెపి నాయకులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవస్థానం కృష్ణ, నాయకులు రాజుగౌడ్, లక్ష్మణ్, గోపగారి లక్ష్మీనారాయణగౌడ్‌తో పాటు యువమోర్చా బిజెపి నాయకులు పెద్దఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శం

### - ఎంపీపీ పడగల మానస

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని నేరెళ్ల గ్రామంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం ఎంపీపీ పడగల మానస చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. నిరుపేద ఆడబిడ్డలు కళ్యాణలక్ష్మి ద్వారా ఎంతో లబ్ధిపొందుతున్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులు కళ్యాణలక్ష్మి చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బల మంజుల మల్లేశం యాదవ్, ఎంపిటిసి మీసాల కళ కృష్ణ, ప్యాక్స్ డైరెక్టర్ రవీంద ర్‌రావు, నాయకులు దొంతినేని చంద్రారావ్, ఆర్ఐ మధు పాల్గొన్నారు.



## కస్తూర్బా పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

### - విద్యార్థులు పలు నమూనాలు తయారు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 6 నుండి 10వ తరగతి విద్యార్థినీలకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఇందులో విద్యార్థినీలకు 35 నమూనాలు ప్రయోగ పద్ధతిలో సైన్స్‌పై ప్రేరణ కలిగించే విధంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్యామల, జెండల్ ఈక్విటీ కోఆర్డినేటర్ పద్మజ, ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ పద్మ, గ్రామ సర్పంచ్ ముడారి పోచయ్య, ఆగస ్త్య ఫౌండేషన్ సభ్యులు ప్రశాంత్, నందిని, వినయ్, విద్యార్థినీలు తదితరులు









## కుల సంఘాలకు ప్రొసీడింగ్స్ అందించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మానకొండూరు మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన ముదిరాజ్, నాయిబ్రహ్మణ సంఘం నాయకులకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో



రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ముదిరాజ్ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి రూ. 4 లక్షలు , నాయి బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి రూ. 4 లక్షల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఎమ్మెల్యే రసమయిని శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు జడ్పిటిసి తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, నాయకులు ముద్ధసాని శ్రీనివాస్ రెడ్డి గడ్డి గణేష్, దుడ్డేల శంకర్, నెల్లి మురళి, పిట్టల మధు, నెల్లి శంకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మాభిమానాన్ని ఢిల్లీ మద్యం దందాకి తాకట్టు పెట్టారు...!!

### -- మల్యాలలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మల్యాల, ప్రభాత వార్త:

వేలాది మంది యువకులు, విద్యార్థులు, ఉద్యోగుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో లిక్కర్ స్కాంకి తాకట్టు పెట్టిన కేసీఆర్ కుటుంబానికి చరమగీతం పాడాలని మల్యాల మండలం బిజెవైఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముం



దు సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాటాడుతూ.... ఎమ్మెల్సీ కవితను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు రాజశేఖర్, బిజెపి అధ్యక్షులు శ్రవణ్, కార్యదర్శి మల్లేశం, మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్, నాయకులు ముదిగంటి రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సందీప్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధీ హామీ పథకంలోని కూలీలకు ఇబ్బందులు కలగకూడదు

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండల కేంద్రంలోని తాడికల్ గ్రామపంచాయితీలో శుక్రవారం జిల్లా అంబుడ్స్ మాన్ ఆడెపు లక్ష్మీనారాయణ తనిఖీ నిర్వహించారు. గ్రామపంచాయితీలోని ఏడు రిజిస్టర్‌లను తనిఖీ నిర్వహించారు. ఉపాధీ హామీ పథకం కూలీలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అవకతవకలు కలిగిన 9849278969 చరవాణి ద్వారా ఫిర్యాదు చేయాల్సిందిగా కోరారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఉపాధీ కూలీలకు బాక్సులను అమర్చాలని, వాల్‌పోస్టర్, ఫిర్యాదు రిజిస్టర్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.



అనంతరం పల్లె ప్రకృతి వనం గ్రామీణ క్రీడా ప్రాంగణం సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సమ్మ రాజేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో జగిత్యాల కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

### -- చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల, ప్రభాత వార్త:

ఈనెల 7న జగిత్యాల జిల్లాకు వస్తున్న సిఎం కేసీఆర్ పర్యటన విజయవంతం చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. ఈ మేరకు గురువారం మల్యాలలో జరిగిన మండల టిఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ.... ఈనెల 7న జిల్లా కేంద్రంలోని జగిత్యాలలో సిఎం కేసీఆర్ చేతుల మీదుగా మొదట జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం నూతన కలెక్టరేట్ సముదాయం, మెడికల్ కళాశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం మోతే సమీపంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. మల్యాల మండలంలోని ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలను భారీ ఎత్తున సమీకరించి సభను విజయవంతం చేసేందుకు పాటు పాడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, జడ్పిటిసి రామ్ మోహన్ రావు, విండో చైర్మన్ రామలింగ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**-- కొండగట్టుకు సిఎంను ఆహ్వానిస్తాం....**

కాగా, కొండగట్టు అంజన్న క్షేత్రం అభివృద్ధికై జగిత్యాల పర్యటనలో భాగంగా సిఎం కేసీఆర్‌ని ఆహ్వానించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఎమ్మెల్యే రవిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా కొండగట్టు అభివృద్ధికి నిధులతో పాటు మల్యాల మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిఎంని కోరనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరానికి విశేష స్పందన

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన పురుషుల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరానికి విశేష స్పందన లభించింది. తెలంగాణ ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ తలపెట్టిన కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల పక్షోత్సవాలలో భాగంగా జమ్మికుంట ప్రాంతీయ ఆసుపత్రిలో డిఎంహెచ్ఓ డాక్టర్ జువేరియా ఆదేశాల మేరకు డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు పర్యవేక్షణలో పురుషుల కొరకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు (ఎన్ఎస్‌వి) 25 మందికి విజయవంతంగా పూర్తి చేశారు. సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ హస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ ఉడుగుల సురేష్, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, పబ్బు రవీందర్, సూపర్‌వైజర్లు రత్న కుమారి, స్వరూప, అరుణ, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలి

### -- జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:

ఆదివారం హైదరాబాద్‌లో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ తెలిపారు. ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుల కోసం ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్ర స్థాయి సమావేశానికి పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులు అందరూ హాజరుకావాలని, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సిఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జీదుల సారయ్య, కాసారపు ఐలయ్య గౌడ్, జిగురు రాజేందర్, వెలుపుల సదాశివ్, కర్ర తిరుపతి రెడ్డి, గుండేటి మొండయ్య, పోశం తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ నియామకాలు, నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి

### -- బిజెవైఎం మండల అధ్యక్షులు బొడిగే నరేష్ గౌడ్

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండల కేంద్రంలోని బిజెవైఎం రాష్ట్రశాఖ పిలుపు మేరకు బిజెవైఎం మండల అధ్యక్షులు బొడిగే నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు, నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కేశవపట్నం ఎంపిటిసి ఏనుగుల అనిల్ డిమాండ్ చేశారు. అనంతరం మండల తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చల్ల ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జాంగా జైపాల్, నాయకులు దండు కొమురయ్య, మండల ఉపాధ్యక్షులు కాంతాల రాజి, బిజెవైఎం ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, సాయి ప్రకాష్, పెసరి అర్జున్, దాసరపు నరేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు జగ్గారెడ్డి, రమణారెడ్డి, బూత్ అధ్యక్షులు కుమారస్వామి, వీరాస్వామి, తుమ్మ రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీలక్ష్మి చెన్న కేశవ ఆలయ పునర్నిర్మాణానికి విరాళాల వెల్లువ

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణం అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. కరీంనగర్ జిల్లా జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గణపతి రూ. 21,016, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం రూ. 10,116, ఆదిత్య హస్పటల్ నిర్వాహకులు ఎలక దేవేందర్ రెడ్డి, రూ. 10,116 విరాళాలు ఇచ్చి అభివృద్ధి తమ వంతు సహకారాన్ని అందించారు. ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు అందించిన సహకరించిన వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఉంటాయని ఆలయ నిర్వహణ కార్యదర్శి ఆకుల రాజేందర్ కోరారు.

## వేతనాల కోసం పారిశుధ్య కార్మికుల ధర్నా

__బెజ్జూర్,ప్రభాతవార్త :__

బెజ్జూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు శుక్రవారం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు వేతనాల కోసం ధర్నాకు



కూర్చున్నారు. తమకు రెండు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని వేతనాలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు ఉన్న కూడా తమ వేతనాలు ఇవ్వడం లేదని సర్పంచ్‌ను అడిగితే నిధులు లేవని చెప్పారని వాపోయారు. ఇట్టి విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి పోశాలును చరవాణి ద్వారా సంప్రదించగా శనివారం వార్డు సభ్యుల సమావేశం నిర్వహించి వారి నిర్ణయం మేరకు వేతనాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

__జైనూర్,ప్రభాతవార్త :__

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఆర్టీసి అధికారులు దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో 80



మంది దివ్యాంగులు బస్‌పాసుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు బస్ పాస్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేళా కార్యక్రమంలో ఆర్టీసి ఇంచార్జి అధికారి లక్ష్మణ్, జైనూర్ ఎంపిపి తిరుమల విశ్వనాథ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు 50శాతం రాయితీపై బస్‌పాసులు కల్పించిందన్నారు. ప్రతీ వికలాంగుడు ఈ బస్సు పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభుదయ, ఐకేపి ఏపీఎం సుజాత, సీనియర్ అసిస్టెంట్ డి. మోహన్, టైపిస్ట్ గౌతం , అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## రైతులు ఈ-కేవైసీ చేసుకోవాలి

### ... ఏఈఓ యువరాణి

__కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :__ అర్హులై ఉండి ఇప్పటి వరకు ఈ-కేవైసీ చేసుకోని రైతులు తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఈఓ యువరాణి అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి గ్రామంలో రైతుల ఈ-కేవైసి నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎం కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా లబ్ది పొందే రైతులు ఈనెల 15లోగా ఈ-కేవైసీ చేయించుకోవాలని ఈ-కేవైసీ చేసుకోని రైతులకు సీఎం కిసాన్ సన్మాన్ నిధి డబ్బులు రావని తెలిపారు. గ్రామంలో 25 మంది రైతుల ఈ-కేవైసీ చేయడం జరిగిందని ఇంకా కొంత మంది రైతులు మిగిలి ఉన్నారని ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ ఉన్న రైతులు ఆధార్ కార్డు, ఫోన్ తీసుకుని తమను సంప్రదించాలని తెలిపారు. ఆధార్ కార్డుకు సెల్ నెంబర్ లింక్ లేని రైతులు మీ సేవా కేంద్రాల్లో వేది ముంద్ర ద్వారా ఈ-కేవైసీ చేసుకోవచ్చని అన్నారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



## బీసి విద్యార్థి పోరుయాత్రను జయప్రదం చేయాలి

__ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :__

బీసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బీసి విద్యార్థి యువజన పోరుయాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌నార్ రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక



అంబేద్కర్ చౌక్ వద్ద ఈ పోరుయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20న నిర్వహించే పోరుయాత్రలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. అదే విధంగా ఈనెల 2 నుండి జనవరి 18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన పోరుయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ముఖ్యంగా బీసి వసతి గృహాల్లో మౌళిక వసతి కల్పించాలని, పక్కా భవనాలు నిర్మించాలని, ఫీసు రీయింబర్స్ మెంట్ పెంచాలనే పలు డిమాండ్‌లతో ఈ పోరుయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్‌కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి, నాయకులు నాగరాజు, శంకర్,ప్రశాంత్, ప్రణయ్, బాబురావు, పెంటు,విలాస్, ఉన్నారు.

## రైతులకు సకాలంలో రుణాలు అందించాలి

__ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :__

రైతులకు సకాలంలో రుణాలు అందించి వారిని ఆదుకోవాలని సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆ సంఘం



డైరెక్టర్లతో కలిసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు దీర్ఘకాలిక రుణాలు, ట్రాక్టర్, బోర్‌వెల్ తదితర రుణాలు ఇచ్చుటకు సంఘం సభ్యులచే తీర్మాణం చేసినట్లు తెలిపారు. అనంతరం సొసైటి ద్వారా నిర్మిస్తున్న గోదాం, రైతులు అగ్రీ లేఅవుట్ శిక్షణ కేంద్రం బ్యాంక్ భవనాన్ని సందర్శించి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎంపీపీ మల్లికార్జున్,వైస్ ఎంపీపీ ప్రహ్లాద్, డైరెక్టర్లు చంద్రశేఖర్, మురళి, మధూకర్, విజయలక్ష్మి, ఆశన్న, దేవన్న,శంకర్,సీఈఓ వెంకటరమణ,పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి

### ... ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

__ముథోల్,ప్రభాతవార్త :__

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తుందని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ పశుపతినాథ్ ఆలయ ప్రాంగణంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న నూతన ధ్యాన మందిరం నిర్మాణానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం అష్ట గ్రామంలోని గోదావరి నది ఒడ్డున రూ. 50 లక్షలతో నిర్మించనున్న రామ మందిర్ నిర్మాణాని భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి దేవోజి భూమేష్, సునిత పోశెట్టి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రామ్‌రెడ్డి, నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## 5న గ్రామసభ

__ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :__

ఆసిఫాబాద్ పంచాయతీకి సంబంధించిన గ్రామసభను ఈనెల 5న నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ ఒక ప్రటనలో తెలిపారు. పట్టణంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 9.30 గంటలకు గ్రామసభతో పాటు ఆసిఫాబాద్ పరిధిలో ఉపాధిహామీ పనుల గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాని కోరారు.

## మున్నూరుకాపు సంఘం నూతన కమిటి ఎన్నిక

__దహెగాం,ప్రభాతవార్త :__

దహెగాం మండలంలోని బీబ్రా గ్రామంలో మున్నూరు కాపు సంఘం



జిల్లా ప్రధాన కార్యదర్శి సదాశివ్ సంఘం పెద్దల ఆధ్వర్యంలో మున్నూరు కాపు మండల నూతన కమిటిని శుక్రవారం నాడు ఎన్నుకున్నారు. నూతన కమిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రౌతు విఘ్నేష్, నాయికిని సత్యనారాయణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంఘం బలోపేతానికి అభివృద్ధి కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు నాయికిని లక్ష్మణ్, సంఘం సభ్యులు నాయికిని సదయ్య, నారాయణ, రాజయ్య, మొండయ్య, రాజశేఖర్, సతీష్,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటసాగు విస్తీర్ణం పెంచాలి

__జనగామ రూరల్, డిసెంబరు2 ప్రభాతవార్త :__

ఆయిల్‌ఫామ్ పంట సాగు విస్తీర్ణంలో భాగంగా శుక్రవారం జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో కొలనుపాక లక్ష్మీనర్సయ్యకు చెందిన పొలంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి కెఆర్.లత, ఏవో కరుణాకర్, హెచ్‌వో రవికాంత్, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రఘునందన్ పాల్గొని రైతు పొలంలో మొక్కలు నాటారు.



నిర్మల్ వార్త

## నిషేధిత గుడుంబా పట్టివేత

**ఖానాపూర్/ ప్రభాతవార్త :**

ఖానాపూర్ మండల కేంద్రంలోని సింగాపూర్ గ్రామంలో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం రోజు తనిఖీలు నిర్వహించగా అక్రమంగా అమ్ముతున్న నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో సింగాపూర్ గ్రామంకు చెందిన బొజ్జ భారతి నిషేధిత గుడుంబా అమ్ముతుండగా కనుగొని సుమారు ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు నిర్మల్ స్టేషన్ ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్ తెలిపారు. తదనంతరం అందిన సమాచారం మేరకు శాంతినగర్‌కు చెందిన కీర్తి లక్ష్మి, లక్ష్మినర్సు నిషేధిత గుడుంబా అమ్ము తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. అనంతరం వీరిద్దరినీ మరల నేరం చేయకుండా సత్ప్రవర్తన కలిగి ఉండేందుకు క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ సెక్షన్ 110 కింద స్థానిక తహసిల్దార్ ఎదుట హాజారుపరిచి బైండోవర్ చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో నిర్మల్ స్టేషన్ ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్, సిబ్బంది రషీద్, ముత్యం, సాయిగౌతం, కల్పన పాల్గొన్నారు.



## పెంబి మండల కేంద్రంలో బస్‌పాస్‌ల పంపిణీ

**పెంబి/ ప్రభాతవార్త :**

పెంబి గ్రామపంచాయతీ కార్యాలయంలో అర్హులైన 50 మంది దివ్యాంగులకు పెంబి గ్రామ సర్పంచ్ శేఖర్ గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం రోజు పంపిణీ చేయడం జరిగింది. మన మండల్‌కు ఆర్టీసీ అధికారులు వచ్చి దివ్యాంగులకు బస్‌పాస్‌లు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్టీసీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ బస్‌పాస్ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణంలో 50 శాతం రాయితీతఓ కూడినదని, ఈ కార్డు చూయించి బస్‌లో ఆఫ్ టికెట్ పొందాలని ఆర్టీసీ బస్‌పాస్ ఇంచార్జి ఎల్.నర్సయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెంబి దివ్యాంగుల అధ్యక్షులు జోగు రమేష్, ఖానాపూర్ బస్టాండ్ కంట్రోలర్ ఆజ్మీరా శంకర్ నాయక్, అందకూర్ శంకర్, దివ్యాంగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజాహితమే పోలీసుల ధ్యేయం

### రోంపల్లి నుండి గుండాలకు రోడ్డు ప్రారంభం

**తిర్యాని,ప్రభాతవార్త;**

ప్రజాహితమే పోలీసుల ధ్యేయమని కుమ్రంభీం జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం తిర్యాని మండలంలోని రోంపల్లి నుండి గుండాల వరకు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన రోడ్డు ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జెడ్పి చైర్మెన్ కోవ లక్ష్మి,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు ముఖ్య అతిథులుగా హాజరయ్యి జిల్లా ఎస్పీ సురేష్ కుమార్‌తో కలిసి రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా జెడ్పి చైర్మెన్ కోవ లక్ష్మి మాట్లాడుతూ గిరి గ్రామాల అభివృద్దిలో పోలీసుల పాత్ర మరువలేనిదన్నారు.పోలీసులు చేపట్టే సామాజిక కార్యక్రమాలకు తమవంతు సహయ సహకారాలు ఎప్పుడు ఉంటా యన్నారు.అనంతరం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ రోంపల్లి నుండి గుండాలకు రోడ్డును పోలీసుల ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పోలీసులను అభినం దించారు.అనంతరం జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ గత జులై 2న గుండాల గ్రామానికి తాము ట్రాక్టర్‌పై కాలినడక చేరుకోవడం జరిగిందని దీంతో గుండాల గ్రామ ప్రజలు రోడ్డు సౌకర్యం లేక ఎంతకష్ట పడుతున్నారో తెలుసుకోవడం జరిగిందన్నారు.అప్పుడే ఆరు నెలల్లో పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు.గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపడమే పోలీసుల లక్ష్యమన్నారు.ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీసు అని ఎస్పీ పేర్కొన్నారు.గ్రామాల్లో ఎవరైన అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని,అసాంఘిక శక్తులకు సహకరించకుండా అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన కోరారు.ఈ రోడ్డు సౌకర్యం వల్ల గుండాల ప్రజలకు విద్య,వైద్య సౌకర్యాలు మెరుగుపడుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావు,ఏఆర్ జిల్లా అదనపు ఎస్పీ భీంరావు,డిఎస్పీలు శ్రీనివాస్,కరుణాకర్,నాగేందర్,తిర్యాని ఎస్సై చుంచు రమేష్,తిర్యాని ఎంపిపి శ్రీదేవి,జెడ్పిటీసీ ఆత్రం చంద్రశేఖర్,సర్పంచ్ జంగుబాయి,ఎంపిటీసి లక్ష్మి,తిర్యాని మండల ప్రజాప్రతినిధులు,గుండాల గ్రామ ప్రజలు,పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్

**తిర్యాని,ప్రభాతవార్త;**

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.శుక్రవారం తిర్యాని మండల కేంద్రంలోని జెడ్పి పాఠశాలతో పాటు రాళ్ళకన్నెపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను డిఈవో సందర్శించారు.ఈ సందర్భంగా జెడ్పి పాఠశాలలోని ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వందశాతం మంచి జిపిఏతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాల న్నారు.అలాగే ప్రతి ఉపాధ్యాయుడు తరగతిలోని విద్యార్థులను దత్తత తీసుకుని వారు ఏ విషయాలలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని వారిని ప్రోత్సహిస్తూ అన్ని సబ్జెక్టులలో మంచి ప్రతిభ కనబర్చేలా చూడాలన్నారు.పదవ తరగతి ప్రత్యేక తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు.అనంతరం రాళ్ళకన్నెపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శిం చారు.విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు.ఉపాధ్యాయురాలు బోధనో పకరణాలతో బోధిస్తుండడం పట్ల డిఈవో ఉపాధ్యాయురాలు శంకరమ్మను అభినందించారు.పాఠశాలకు విద్యార్థులందరూ క్రమం తప్పకుండా వచ్చేలా చూడాలన్నారు.బోధనలో తప్పనిసరిగా టిఎల్ఎంను ఉపయో గించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏడి గమానియాల్,జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రాము,ఉపాధ్యాయులు,ఎంఐఎస్ కోఆర్డినేటర్,సిఆర్పీలు,ఉన్నారు.



## మిషన్ భగీరథ పనులను పరిశీలించిన ఎంపిపి

**లక్ష్మణచాంద, ప్రభాతవార్త :**

మండలంలోని గ్రామపంచాయతీ లక్ష్మణచాంద మిషన్ భగీరథ, ఇంట్రపైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను, ఇంటింటికి నల్లా నీళ్లు



వస్తున్నాయా లేదా పైప్‌లైన్ డ్యామేజ్, ట్యాప్‌లు, వాల్సులను వార్డులు తిరుగుతూ పరిశీలించడం జరిగింది. ధర్మారం, రాచాపూర్ గ్రామాలు కూడా సందర్శించి మంచి నీటి సమస్యలు లేకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారకు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడ్వాల పద్మ రమేష్, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఎంపిడివో శేఖర్, ఎంపిఓ నసీరొద్దిన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీ మెడికల్ బిల్ విడుదల

**లక్ష్మణచాంద/ ప్రభాతవార్త :**

మండలంలోని న్యూకంజర్ గ్రామానికి చెందిన మంద లక్ష్మి ఉపాధిహామీ పని చేస్తుండగా గాయపడింది. చికిత్స కొరకు ఖర్చు అయిన రూ.24,146 మెడికల్ రియంబర్స్‌మెంట్ మంజూరైనవి. ఆమెకు అకౌంట్‌లో జమ



చేయబడిన మంజూరు కాపీని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడ్వాల పద్మ రమేష్, జడ్పిటిసి ఓస రాజశ్వర్, గ్రామ సర్పంచ్ జె.శోభారాణి, ఎంపిటిసి గుజారి గణేష్, ఎంపిడివో, ఏపివో, ఎంపివో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో పౌష్టికాహారం అందజేత

**లక్ష్మణచాంద/ ప్రభాతవార్త :**

మండలంలోని పీచర గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మంచి పోషక పదార్థాలు కలిగిన ఆహారం అందజేస్తున్నారు. ఉదయం 10 గంటలకఉ ప్రతీ పిల్లలకు ఉడకబెట్టిన కోడిగుడ్లు, మధ్యాహ్నం మంచి భోజనం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల అస్తిత్వ పోరుగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి

**సిరికొండ, ప్రభాతవార్త:**

డిసెంబర్ 9న ఇంద్రవెల్లిలో ఆదివాసీల అస్తిత్వ పోరుగర్జన బహిరంగ సభకు ఆదివాసీలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు గోడం గణేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను విడుదుల చేశారు. ఈసందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు గోడం గణేష్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం మరోపోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి ఆదివాసీలు సాగు



చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. జీవో 3ను యధావిధంగా అమలు చేసి ఐదో షెడ్యూలు ప్రాంతంలో ప్రభుత్వం 29శాఖల్లో ఉన్న ఖాళీలను ఆది వాసీలతో భర్తీ చేయాలన్నారు. జిల్లాలో ఆదివాసీ గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి వెట్టి మనోజ్, సిరికొండ మండల అధ్యక్షులు కొమురం యాదవ్‌రావు, రాయగూడ సార్‌మేడి పంద్రం అమృతరావు, రిమ్మ సర్పంచ్ పెందూర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# అభివృద్ధి ఎక్కడ ఆగదు

### బంగారు తెలంగాణగా మార్చడమే మా లక్ష్యం
### -బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని లచ్చంపూర్ గ్రామంలో శుక్రవారం బోథ్‌ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పర్య టించారు. ఈసంద ర్భంగా గ్రామస్తులు, గిరిజనులు ఘనంగా డోలు వేస్తూ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ముందుగా శ్రీ పరమేశ్వరయ్య యోగి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్టీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదే గ్రామంలో గిరిజనుల కమ్యూనిటీ షెడ్‌ను ప్రారం భించారు., అనం తరం నిర్వ



హించిన సమావేశంలో స్థానిక సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్ గ్రామంలోని ప్రజలకు కావాల్సిన అవసరాలను ఎమ్మెల్యేకు తెలియ జేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాథోడ్ బాపురావు మాట్లాడుతూ సర్పంచ్ చెప్పిన ప్రతి సమస్యను త్వరలో ఒక్కొక్కటి పూర్తి చేసుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా ముందుకు పోదామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక అనేక పథకాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని పేర్కొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్, మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, ఎంపీడీఓ రమాకాంత్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్లా గంగాధరి, ప్రకాష్ మల్కు, లక్ష్మణ్, రాంబాయి, పల్లవి జాదవ్, శ్రీకాంత్, మున్నా, మల్లేష్, ప్రశాంత్, వెంకట్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### సుందర ప్రదేశాలుగా
# మహనీయుల చౌక్‌లు
### -మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రధాన కూడళ్ల సుందీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. స్థానిక కొండా లక్ష్మన్ బాపూజీ చౌక్ అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన పర్యవేక్షించి సిబ్బందికి, గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈమేరకు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ ప్రజలకు కనీస వసతులు కల్పించడంతో పాటు పట్టణ సుందరీకరణనే లక్ష్యంగా అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయని తెలిపారు.

# బిజెపిలో పలువురి చేరిక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా శుక్రవారం నర్సాపూర్(జి) మండలం నందన్ గ్రామంలో బిజెపి స్టేట్ చీఫ్ బండి సంజయ్ సమక్షంలో శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలోని పలు పార్టీలకు చెందిన నేతలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. సంజయ్‌తోపాటు ఎంపి సోయంబాపురావు, రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డిలు వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుల్లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపిలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ చాకటి కిరణ్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీచేసిన జుట్టు చందు, రజక సంఘం జిల్లా నాయకులు బండి దేవన్న, మాదిగ సంఘం జిల్లా నాయకులు బాలె అశోక్, నూకల రాజేంధర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎదురు దేవన్న, వార్డు మెంబర్‌లు సీతారాం, అర్క దేవ్‌రావు, టేకం వేణు, కృష్ణ, తదితరులు ఉన్నారు.

### ఆర్అండ్ శాఖ నుంచి
# రూ.33.19కోట్లు మంజూరు

**ఆదిలాబాద్,ప్రభాతవార్త:**



ప్రజల సమస్యలు పూర్తి చేయడమే మా లక్ష్యమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని లచ్చంపూర్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బోథ్ నియోజక వర్గంలో ఇచ్చోడ టౌన్ రోడ్డు కోసం రూ.2కోట్ల 14లక్షలు, రాంపూర్ జిన్నింగ్ మిల్ నుంచి నిపాని ఎక్స్‌రోడ్ వరకు రూ.2కోట్ల 14లక్షలు, నేరడిగొండ నుంచి బోథ్ రోడ్డు వరకు రూ. 3కోట్ల 96లక్షలు, డొంగర్గావ్ నుంచి మన్నూర్ వరకు రూ. 4కోట్ల 32లక్షలు, అలాగే కొల్హారి బ్రిడ్జికి 3కోట్ల 20లక్షలు, కుంటాల వాటర్‌ఫాల్ బ్రిడ్జికి 3కోట్ల 2లక్షలు, నిగిని బ్రిడ్జికి 2కోట్ల 24 లక్షలు, ఇచ్చోడ- సిరిచెల్మ బ్రిడ్జికి 2కోట్ల 39లక్షలు, ఈదులాసవర్గావ్ బ్రిడ్జికి 2కోట్ల 20లక్షలు, వడూర్ బ్రిడ్జికి 2కోట్ల 46లక్షలు, ధన్నూర్ బ్రిడ్జికి 2కోట్ల 19లక్షలు, సుంకిడి -తలమడుగు మొదటి బ్రిడ్జికి 2కోట్ల 93లక్షలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, ఆర్అండ్ మంత్రి ప్రశాంత్ రెడ్డికి, అటవీశాఖ మంత్రి వర్యులు ఇంద్రకరణ్‌రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్, మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్లా గంగాధరి, ప్రకాష్, సంతోష్, సత్యనారాయణ, రాంబాయి పల్లవిశ్రీకాంత్, మున్నా,మల్లేష్, ప్రశాంత్, వెంకట్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్‌ను తనిఖీ

**సిరికొండ,ప్రభాతవార్త:**

సిరికొండ మండల పోలీసు స్టేషన్‌ను శుక్రవారం ఉట్నూర్ ఎస్‌డీపీఓ హర్షవర్దన్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసులు యొక్క వివరాలు, స్టేషన్ పరిధిలో జరిగే నేరాల గురించి అడిగి తెలుసుకున్నారు. కొత్త పోలీసు స్టేషన్ నిర్మాణం గురించి,కేటాయించిన స్థలాన్ని సందర్శించారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఆయన వెంట ఎస్సై పి. నీరేష్ ఉన్నారు.

# ఆదిలాబాద్ వార్త

# ప్రపంచ మహిళల బాక్సింగ్ స్వర్ణ పతక విజేత నిఖత్ జరీన్ తండ్రికి అభినందన

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



ప్రపంచ మహిళ బాక్సింగ్ స్వర్ణ పతక విజేత నిఖత్ జరీన్ అర్జున అవార్డు తీసుకున్న తర్వాత ఆమె తండ్రి మహమ్మద్ జమీల్ అహ్మద్‌ని ఓయూ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఎల్చల దత్తాత్రేయ కలిసి అభినందించారు. తెలంగాణ కీర్తి పతాకాను ప్రపంచ వేదికపై ఎగరేసిన నిజామాబాద్ మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో నిఖత్ జరీన్ గెలుచుకున్న విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముము చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన సందర్భంగా నిఖత్ జరీన్ తండ్రిని మర్యాదపూర్వకంగా ఓయూ జేఏసీ నేతలు, మందాల భాస్కర్ దత్తాత్రేయ కలిసి అభినందనలు తెలిపారు.

### సామాజిక సేవలో బాధ్యతలు
# మరింతగా పెంచాయి

**సిరికొండ, ప్రభాతవార్త:**



నాలో ఉన్న ఆధ్యాత్మిక , సామాజిక సేవలో బాధ్యతలు మరింతగా పెంచాయని బిషప్ రెవరెండ్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ అన్నారు.గడిచిన 28 సంవత్సరాల నుంచి చేస్తున్న ఆధ్యాతిక, సామాజిక రంగాల్లో సేవలను గుర్తించి ఏసీఈ అంగ్లికన్ క్లర్జీ ఎపిస్కోవల్ ఆఫ్ డయాసిస్ జాతీయ, అంతర్జాతీయ సంస్థ వైస్ చాన్సెలర్ ఆర్చి బిషప్ ది మోస్ట్ రెవరెండ్ డాక్టర్ సీహెచ్ విజయ మోహన్‌రావు చేతుల మీదుగా నవంబర్ 30న బాబు జగ్జీవన్ భవన్‌లో బిషప్ రెవరెండ్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్‌ను జాతీయ అంతర్జాతీయ బిషప్‌గా ఎన్నుకొని అరుదైన గౌరవ పదవితో పాటు డాక్టరేట్ డిగ్రీ సర్టిఫికెట్ అందజేశారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు ఈటల రాజేందర్ భరోసా

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మానకొండూర్ కేంద్రంలో ఇటీవల కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన రాజవ్వ, లచ్చవ్వ ఇద్దరు మహిళలు మృతిచెందారు. శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మృతుల కుటుంబాలని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి, అన్ని విధాల బాధిత కుటుంబాలకు ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గౌతంరెడ్డి, నియోజకవర్గ నాయకులు ఓరమ్ జయచందర్, మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, నాయకులు కత్తి ప్రభాకర్‌గౌడ్, భాషాబోయిన ప్రదీప్‌యాదవ్, మార్కొండ రమేష్‌పటేల్, బుద్దుల తిరుపతి, ఎండి షకీల్, మర్రి అంజి, బల్ల అంజి, మడ్డి రాకేష్, కత్తి రాకేష్‌గౌడ్, బుర్ర అభి, కనుకుంట్ల శంకర్, నాయకులు పాల్గొన్నారు.

## సంగ్రామ యాత్రలో నడ్డా బర్త్‌డే వేడుకలు

**- మహిళలకు చీరలు పంపిణీ చేసిన బండి సంజయ్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



ప్రజా సంగ్రామ యాత్రలో బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో ప్రజా సంగ్రామ యాత్ర ముగిసింది. అనంతరం నందన్ తండాలోకి చేరుకుంది. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అభిమాన ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికి బండి సంజయ్‌కి ఛత్రపతి శివాజీ ఖడ్గాన్ని బహుకరించారు. నందన్ తండా వద్ద బండి సంజయ్ నిర్మల్ జిల్లా బీజేపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. తండా వద్ద బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పుట్టిన రోజు వేడుకలను జరిపి స్వీట్లు పంచి, సంబరాలు జరుపుకున్నారు. నందన్ రచ్చబండలో మహిళలకు బండి సంజయ్ చీరలను పంపిణీ చేశారు. ఇందులో నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రమాదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పటేల్, లీడర్ రామారావు పటేల్, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, కౌన్సిలర్ కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ డిగ్రీ విద్యార్థుల క్షేత్ర పర్యటన

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చరిత్ర విభాగం బిఎ విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ పిజి రెడ్డి ఆద్వర్యంలో పట్టణంలోని పలు చారిత్రక ప్రదేశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిజి రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ పట్టణం నిమ్మనాయుడు అనే పాలకుడు నిర్మించాడని, అతని పేరు మీదనే మొదల నిమ్మల అనే పేరు వచ్చిందని, తర్వాత నిర్మల్ అనే పేరు స్థిరపడిందని వివరించారు. ఆ తర్వాత పాలకుడైన శ్రీనివాసరావు కాలంలో నిర్మల్ కోట, చైన్‌గేట్, శ్యామ్‌ఘడ్, బత్తీస్‌ఘడ్, సోన్‌ఘడ్‌లు నిర్మించి వాటి ముందు మోడీ బాషలో శాసనాలు చెక్కించాడని చెప్పారు. హెపావత్ శ్యామ్ జంగ్‌నూ శ్యామ్‌ఘడ్ దళాధిపతిగా నియమించి రక్షణ బాధ్యతలు అప్పజెప్పాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర సహాయక అచార్యులు కుంట శ్రీహరి, విద్యార్థులు, పాల్గొన్నారు.

## బిజెపిలో పలువురి చేరిక

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా శుక్రవారం నర్సాపూర్(జి) మండలం నందన్ గ్రామంలో బిజేపి స్టేట్ చీఫ్ బండి సంజయ్ సమక్షంలో శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలోని పలు పార్టీలకు చెందిన నేతలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. సంజయ్‌తోపాటు ఎంపి సోయంబాపురావు, రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డిలు వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి గెలుపు కోసం పత్రీ కార్యకర్త సైనికుల్లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజేపిలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ చాకటి కిరణ్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీచేసిన జుట్టు చందు, రజక సంఘం జిల్లా నాయకులు బండి దేవన్న, మాదిగ సంఘం జిల్లా నాయకులు బాలె అశోక్, నూకల రాజేంధర్, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎదురు దేవన్న, వార్డు మెంబర్‌లు సీతారాం, అర్క దేవ్‌రావు, టేకం వేణు, కృష్ణ, తదితరులు ఉన్నారు.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి

*గార్ల, డిసెంబర్2 ప్రభాతవార్త:*

అర్హులైన వయోజనులు ప్రతి ఒక్కరు విధిగా రాజ్యాంగం కల్పి ంచిన వజ్రాయుధం లాంటి ఓటుహక్కులో భాగంగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని మాట్లాడారు. 2023 జనవరి 31నాటికి 18సంవత్సరాలు నిండిన వయోజనులు ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకొని సహకరించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యు.శ్రీనివాస్, అద్యాపకులు డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, జోగ్యానాయక్, వేముల రవీందర్, గొడుగు సోమన్న, జి,రాంబాబు, తోట నాగేశ్వరావు, ఎ.ప్రసాదరావు, ఆనంద్‌కుమార్, లైబ్రేరియన్ రఘుబాబు, జి.సుజాత, పాల్గొన్నారు,

## క్షేత్రస్థాయిలో జిల్లాలో అక్రమ లే అవుట్లను గుర్తించి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూకీ**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



క్షేత్రస్థాయిలో జిల్లాలో అక్రమ లే అవుట్లను గుర్తించి తగు చర్యలు చేపట్టాలని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ తహసిల్దార్‌లను ఆదేశించారు. గురువారం జిల్లా పాలనాధికారఇ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్‌లు, మున్సిపల్ కమీషనర్‌లతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో లే అవుట్‌లను తక్షణమే తొలగించి బోర్డులు ఏర్పాటు చేయాలని ఇలాంటివి జిల్లాలో, మండలాల్లో ఎన్ని ఉన్నాయో గుర్తించాలని, నామ్స్ ప్రకారంగా ఉన్నాయా లేవా పరిశీలించి త్వరితగతిన నివేదిక సమర్పించాలని గత సమావేశంలో అధికారులను ఆదేశించడం జరిగిందని, ఇప్పటి వరకు ఎన్ని గుర్తించారని తహసిల్దార్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## కేసీఆర్ అవినీతి, అరాచక పాలనను అంతమొద్దిద్దాం

**- బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు తిండిపెట్టలేని పరిస్థితి ఏర్పడింది**

**- దళితబంధు, ఉద్యోగాలు, మూడెకరాల భూమిని కేసీఆర్ ఇచ్చాడా?**

**- కేసీఆర్ అవినీతి, అరాచకాలను బయటపెడుతాం**

**- ప్రజా సంగ్రామ యాత్రో బీజేపీ స్టేట్ చీఫ్, ఎంపీ బండి సంజయ్ కుమార్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలో బీజేపీ స్టేట్ చీఫ్, ఎంపీ బండిసంజయ్ శుక్రవారం రోజు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నాడని, ప్రజలను నట్టేట ముంచుతున్నాడని అన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటైన అమలు చేశాడని ఎద్దేవ చేశారు. దళితబంధు, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాడా అని ప్రశ్నించారు. కేసీఆర్ కూతురు లిక్కర్ స్కామ్ నడిపిస్తుందన్నారు. కేసీఆర్ అవినీతిని బయటపెట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. మరో ఆరు నెలల పాటే కేసీఆర్ పాలన కొనసాగుతుందని, తర్వాత పేదల ప్రభుత్వం రానుందని అన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు తిండిపెట్టలేని పరిస్థితికి కారణం కేసీఆర్ అని అన్నారు. బాసర ట్రిపుల్ ఐటీని కేసీఆర్ మూసివేయాలనే అలోచనలో ఉన్నాడన్నారు. విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎండనక, వాననక శాంతి యుతంగా పోరాటం చేస్తే పోలీసులచేత అణచివేయాలనే కుట్ర పన్నారని అన్నారు. పడ్డారు. దళితులపట్ల చిన్నచూపు చూస్తున్న కేసీఆర్ రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పి దళితులను అవమాన పర్చారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో పోలీసులకు ప్రమోషన్లు లేవు, జీతాలు టైమ్‌కు ఇవ్వలేని పరిస్థితి దాపురించిందన్నారు. అమాయకులపై అక్రమ కేసులు పెడుతూ, రౌడీషీట్ కేసులు పెడుతున్నారని అన్నారు. దళితులను రాష్ట్రపతిగా చేసిన ఘనత నరేంద్రమోడీదేనని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 26 కోట్ల 45 లక్షలు ఇచ్చింది నరేంద్రమోడీయే అని అన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రోడ్లకు నిధులు 5 కోట్ల 24 లక్షల 63 వేలు ఇచ్చిందన్నారు. స్వచ్ఛభారత్ కింద ఒక కోటి రూపాయలు ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిధులన్నీ పక్కదారి పట్టిస్తున్నది కేసీఆర్ అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతిని బయటపెట్టడానికి ప్రతీ ఒక్కరు ప్రశ్నించాలన్నారు. అందుకోసమే ఈ ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టాని బండి సంజయ్ హితవుపలికారు. బీజేపీ జెండా పట్టుకోవడానికి ప్రతీ ఒక్కరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకాంతచారి తెలంగాణ కోసం తన ప్రాణాలను అర్పించాడన్నారు. పేద ప్రజల బతుకులు మారుతాయని తెలంగాణ కోసం ఎందరో మంది యువకులు బలిదానాలు చేసుకున్నారన్నారు. తెలంగాణ ఏర్పడిన కూడా పేదల బతుకులు మారడం లేదన్నారు. కేసీఆర్ తెలంగాణ వచ్చినాకా ఏం సాధించాడన్నా.. పెన్షన్లు ఇవ్వడానికి, ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పైసలు లేవన్నారు. తెలంగాణ వచ్చినాకా కూడా రైతుల ఆత్మహత్యలు ఆగలేవన్నారు. బండిసంజయ్ వెంట ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావు, బీజేపీ నాయకులు పాయల్ శంకర్, నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, అప్పాల గణేష్ చక్రవర్తి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడిలో చేపట్టిన పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

మన ఊరు మనబడి పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ పాలనాధికారి సమావేశం మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతగా మంజూరైన పాఠశాలల్లో చేపట్టిన ప్రహారీగోడలు, కిచెన్‌షెడ్‌లు, మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు ఇతర పనులన్నీ పూర్తి చేసి పాఠశాలలకు కలరింగ్ పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దాలన్నారు. మిగిలి ఉన్న పనులకు పరిపాలనపరమైన అనుమతులు, గ్రౌండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఇఇలు, డిఈలు, క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలన్నారు. పాఠశాలలను అన్ని హంగులతో ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో ఉపాధ్యాయుల, విద్యార్థుల, అంగన్‌వాడీ టీచర్ల హాజరును పరిశీలించడం జరుగుతుందని, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి విధులకు హాజరు కావాలని, విద్యార్థులు ప్రతీరోజు పాఠశాలకు వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీంధర్‌రెడ్డి, డిఆర్‌డివో విజయలక్ష్మి, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, టిఎస్ ఇడబ్ల్యు ఐడిసి శాఖలు ఇఇలు, డిఇలు, ఏఇలు తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆసుపత్రిలో రజకులకే అవకాశం కల్పించాలి

**ప్రభుత్వ ఆసుపత్రిలో దోభీ టెండర్ రజకులకే ఇవ్వాలి**

**రజక సంఘం నాయకులు జీవన్‌రెడ్డికి వినతి**

**అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని జగిత్యాల పట్టణ రజక సంఘం నాయకులు కోరారు.టెండర్ ప్రక్రియను రజకులకే అప్పగించి,రజకుల వృత్తికి చేయూత నివ్వాలని వారు జీవన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని రజక సంఘం నాయకులు శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని

జగిత్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక రజకులకు దోభీగా అవకాశం కల్పించాలని కరీంనగర్ కలిసి,నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో ధోభీ పనులు తమకే అప్పగించాలని,తమకు మద్దతు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.స్పందించిన జీవన్‌రెడ్డి ఆసుపత్రి సూపరిండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడారు.మాతా శిశు ఆసుపత్రిలో దోభీ పనులు చేసేందుకు స్థానిక రజకులకే అవకాశం కల్పించాలని,ఇప్పటికే రజకులకు కులవృత్తి చేసుకునేందుకు పని లభించక వృత్తి కనుమరుగైపోతోందని,రజకులు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.నూతనంగా ఏర్పాటైన ఆసుపత్రిలో రజకులకు ధోభీ పనులు అప్పగించడంతో పాటు దోభీ టెండర్ ప్రక్రియలో స్థానిక రజకులకు ప్రాధాన్యత ఇచ్చి,రజక కుల వృత్తికి చేయూతనివ్వాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాతా శిశు ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు.

# సిరిసిల్ల నేత హరిప్రసాద్‌ను సన్మానించిన గవర్నర్





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణానికి చెందిన హరిప్రసాద్ జి20లోగో ను తయారు చేసినందున మంకిబాత్‌లో ప్రధాని మోడి హరిప్రసాద్ కళ నైపుణ్యం అభినందించారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళసై హరిప్రసాద్ దంపతులను శాలువతో సత్కారించి, మెమెంటో అందజేశారు. అనంతరం హరిప్రసాద్ తయారు చేసిన అగ్గిపెట్టలో ఇమిడే శాలువ,బుల్లి చేనేత మగ్గంపై గవర్నర్ చిత్రపటాన్ని తయారు చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, నాయకులు గాజుల వేణు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా అవగాహన కల్పించాలి





**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమాజంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ టి సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘం సభ్యులకు లింగ వివక్షత సామాజిక అంశాల పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమం ప్రారంభించి లింగ వివక్షతకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న మాట్లాడారు. తదనంతరం లింగ ఆధారితంగా జరుగుతున్న వివక్షతపై, అరికట్టేందుకు తీసుకోవాల్సిన మార్పులపై, చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీధర్, డిఇఓ కార్యాలయ ప్రతినిధి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ స్వప్న, పెద్దపల్లి చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘం సభ్యులు తదితరులున్నారు.

# సమీకృత మార్కెట్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి





**- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** సమీకృత వెజ్,నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని కిసాన్ నగర్ బీట్ మార్కెట్, కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ఎదురుగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ (సమీకృత) వెజ్,నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఎస్‌ఆర్ ఆర్ కళాశాల, డి మార్ట్ వద్ద రోడ్డుపై కూరగాయలు విక్రయస్తున్న వారిని, రోడ్ల పైన విక్రయించకుండా వారికి కేటాయించిన మార్కెట్లలో విక్రయించాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో ఎక్కడ కూడా నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, మున్సిపల్ డిఈఈ మసూద్ అలీ, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభ విజయవంతం చేయాలి

**- లక్ష మందితో భారీ బహిరంగ సభ**

**- నూతన జిల్లా ఏర్పడ్డ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపాలి**

**- మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాలలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 07వ తేదీనా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరయ్యే బహిరంగ సభకు ప్రజల పెద్ద సంఖ్యలో తరలిరావాలని జగిత్యాల నియోజకవర్గం తెరాస శ్రేణులకు దిశానిర్ధేశం చేసిన తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో తెరాస పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో నిర్వహించే బహిరంగ సభ సన్నాహక సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ నెల 07న సిఎం కెసిఆర్ జగిత్యాల నూతన జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా కేంద్రానికి వస్తున్నారన్నారు. నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఇందుకోసం మండలం నుండి ప్రజలు వేలాదిగా తరలివచ్చేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్



జగిత్యాల జిల్లాను ఏర్పాటు చేశారని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అందుకోసం నియోజకవర్గం తరపున బహిరంగ సభను విజయవంతం చేసి కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. కొత్త జిల్లా ఏర్పాటు అవడం వల్ల పరిపాలన సౌలభ్యం ఏర్పడిందన్నారు. తప్రజల ముంగిట పరిపాలన వచ్చిందన్నారు. ప్రతి కార్యకర్త నుండి నాయకుల వరకు ప్రతి ఒక్కరు బహిరంగ సభ విజయవంతం చేయడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు,రేపు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

**- అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నేడు, రేపు (డిసెంబర్ 3,4 తేదీల్లో) జగిత్యాల జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్‌స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన, స్వచ్ఛంద, స్వయం సహాయక సంఘ ప్రతినిధులు ఓటర్‌గా నమోదు చేసుకోని వారిని గుర్తించి నమోదు చేయుటకు సహకరించాలని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత వెబ్‌సైట్ ద్వారా, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా ఆన్లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించడం జరిగిందని, ఫారం-6 నింపి క్రొత్త ఓటరుగా నమోదు, 6బి తో ఆధార్ లింక్ చేసుకోవాలని, ఫారం-8 నింపి ఓటర్ కార్డ్‌లో మార్పులు, సవరణలు చేసుకోవాలని సూచించారు. రెండు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.

# స్టాఫ్ నర్స్‌గా పని చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా సమన్వయ అధికారి ఎ.మంజూల**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయములో ఒక పోస్టు ఉన్న స్టాఫ్ నర్స్ (మహిళా)గా పని చేసేందుకు గాను దరఖాస్తులు సమర్పించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పెద్దపల్లి జిల్లా సమన్వయ అధికారి ఎ.మంజూల ఒక ప్రకటనలో కోరారు. బిఎస్సీ నర్సింగ్, జిఎన్ఎం అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు పార్ట్ ట ఐం పద్ధతిన పని చేసేందుకు గాను అభ్యర్థులు రామగుండం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఈ నెల 9లోగా సాయంత్రం 5గంటల వరకు విద్యార్థతలు 1 నుంచి 7 వరకు స్టడీ సర్టిఫికేట్లు, ఎస్ఎస్‌సి, ఇంటర్ లాంగ్, బిఎస్సీ నర్సింగ్, జిఎన్ఎం కన్సాలిడేట్ మార్కుల మెమో, ఆధార్ కార్డు ధ్రువీకరణ జిరాక్స్ ప్రతులను జత చేసి దరఖాస్తు సమర్పించాలని తెలిపారు.

# బూత్ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** డిసెంబర్ 3, 4 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, యువత తమ ఓటు ను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువజన, స్వచ్ఛంద, స్వయం సహాయక సంఘ ప్రతినిధులు ఓటరుగా నమోదు చేసుకోని వారిని గుర్తించి నమోదు చేసుకునేందుకు సహకరించాలని కోరారు. వెబ్‌సైట్ ద్వారా, ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం ఉందని తెలిపారు. ఫారం 6 నింపి కొత్త ఓటరు నమోదు, 6 బితో ఆధార్ లింక్ చేసుకోవాలని, ఫారం 8 నింపి ఓటరు కార్డులో మార్పులు, సవరణలు చేసుకోవాలని, చేర్పులు, మార్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులు అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలపాలని, ఓటరు నమోదు, అభ్యంతరాలను డిసెంబర్ 26లోగా పరిశీలన చేయడం జరుగుతుందని తెలిపారు. 2023 జనవరి 5న తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.